# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూన్ 1, 2004

12 వ శా. స. I స. వాల్యూం -- 1 నంబరు -- 2

శక సంవత్సరము - 1926, జ్యేష్ఠం - 11

**TUESDAY, THE 1st JUNE, 2004**

**12 L.A. I S. VOL-- 1 No. - 2**

11 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశము : రెండవ రోజు )

**మంగళవారము, జూన్ 1, 2004**

**సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది**

( గౌ. తాత్కాలిక సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

**1-6-2004**

విషయ సూచిక


1. ఎన్నికైన సభ్యుల ప్రమాణ లేక ప్రతిజ్ఞ స్వీకారము
2. సభాపతి ఎన్నిక
3. ప్రకటనః

    సభా వ్యవహారముల సలహా కమిటి నియామకం గురించి

4.	గవర్నరు గారి ప్రసంగము

---------------

మిస్టర్ స్పీకర్ ప్రోటెమ్: నిన్న ప్రమాణ స్వీకారం చెయ్యని సభ్యులు ఈ రోజు ప్రమాణం చేస్తారు.

## ఎన్నికైన ప్రమాణము లేక ప్రతిజ్ఞ స్వీకారము

------------------------------------------------------------------------------------

| వ.సం. | శాసన సభ్యుని పేరు | నియోజక వర్గము |
|---|---|---|
| 1. | శ్రీ ఎం. వెంకట ప్రతాప అప్పారావు | నూజివీడు |

## సభాపతి ఎన్నిక

మిస్టర్ ప్రోటెమ్ స్పీకర్: ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి సక్రమంగా నామ నిర్దేశము చేయబడిన సభ్యుల పేర్లను, ప్రతిపాదకులు పేర్లను సభకు నేను తెలియపరుస్తున్నాను.

-----------------------------------------------------------------------------------------

| క్రమ సంఖ్య | అభ్యర్థి | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి |
| 2. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | డా. జి. విజయరామారావు |
| 3. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ నోముల నర్సింహయ్య |
| 4. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ చాడా వెంకట రెడ్డి |
| 5. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ ఎం. మారెప్ప |
| 6. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ కోనేరు రంగారావు |
| 7. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ గుమ్మడి నర్సయ్య |
| 8. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ జి. కిషన్ రెడ్డి |
| 9. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి |
| 10. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ కొమిరెడ్డి రాములు |
| 11. | శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి | శ్రీ జె. రత్నాకర రావు |

-----------------------------------------------------------------------------------------

| క్రమ సంఖ్య | అభ్యర్థి | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|

-----------------------------------------------------------------------------------------

| | | |
|---|---|---|
| 12. | శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి | శ్రీ ఎల్. రాజారావు |
| 13. | శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి | శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి |
| 14. | శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి | శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి |
| 15. | శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి | శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి |
| 16. | శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి | శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ |

సక్రమంగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి గారు ఒక్కరే అయినందున, సభాపతి పదవికి శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి గారు సక్రమంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను. శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి గారికి నా హృదయపూర్వక అభినందనలు అందజేయుచూ, సభాపతి స్థానమును అలంకరించవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి గారిని సభాపతి స్థానమునకు తీసుకురావలసిందిగా సభానాయకుని మరియు ఇతర పార్టీల నాయకులను కోరుతున్నాను.

(సభాపతిగా ఎన్నికయిన శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిగారిని కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకుడు మరియు ఇతర పార్టీల నాయకులు సగౌరవముగా తోడ్కొని వెళ్లి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు.)
ఉ.11.10

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఇవ్వాళ 12 వ శాసన సభ చరిత్రలో మనం అందరము కూడా శాశ్వతంగా గుర్తు పెట్టుకునే దినం. ఏ విధమైన తేడా లేకుండా సభలోని అన్ని పార్టీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. ఒక మంచి వ్యక్తిని అన్ని విధాల సద్గుణాలు ఉన్న వ్యక్తి శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి గారిని స్పీకర్‌గా ఎన్నుకున్నాము. నాకు తెలిసి సురేష్ రెడ్డి గారి కంటే యువకులైన లేకపోతే చిన్న వయసులో స్పీకర్‌గా ఉన్న వ్యక్తి మరొకరు లేరు. I am subject to correction and to the best of my knowledge. సురేష్ రెడ్డి గారి వ్యక్తిత్వం గురించి పోయిన 3, 4 శాసన సభల నుంచి ఈ సభవరకు ఉన్న వారికి ప్రత్యేకంగా నేను చెప్పవలసిన పని లేదు. ఆయనకు సమయస్ఫూర్తి పుట్టుకతో వచ్చిన విద్య. వెన్నతో పెట్టిన విద్య. మంచి చదువు ఉంది. చదువుతోబాటు సంస్కారం ఉంది. ఏ విషయం అయినా సమగ్రంగా అవగాహన చేసుకునే శక్తి ఉంది. గడచిన నాలుగు సందర్భాలలో నాలుగు సార్లు వరుసగా శాసన సభ్యునిగా ఎన్నిక కావడం ఒక గొప్ప సుగుణం. తాను ఎన్నిక కావడమే కాదు, గడచిన కొన్ని సంవత్సరాలుగా తాను శాసన సభ్యుడిగా ఉన్నప్పటి నుంచి కూడా ఏ విధమైన ఎన్నిక వచ్చినా జిల్లాలో మిగిలిన ఏ అసెంబ్లీ సిగ్మెంట్‌లో అయినా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చినా బాలకొండ నియోజక వర్గంలో తనదైన ప్రత్యేకమైన విశిష్టమైన శైలి, పట్టు ఉంది అని నిరూపించుకున్న వ్యక్తి సురేష్ రెడ్డి గారు. మరీ ముఖ్యంగా గడచిన 5 సంవత్సరాలుగా శాసన సభలో నేను ప్రతిపక్ష నాయకుడుగా కూర్చున్నప్పుడు నా వెనుక సీటు సురేష్ రెడ్డి గారిది. నేనైతే ఫ్లోర్ మేనేజ్‌మెంటే కాని కాంగ్రెస్ పార్టీకి సంబంధించన విప్‌గా ప్రతి పనీ ఆయన చూసుకునే వారు. ఏ ఒక సభ్యుడైనా ఏదైనా మాట్లాడాలనుకున్నప్పుడు సమయం రాకపోయినా, కోపగించుకున్నా ఎవరైనా గట్టిగా మాట్లాడినా ఏ ఒక్క సందర్భంలో కూడా గట్టిగా మాట్లాడని వ్యక్తి సురేష్ రెడ్డి గారు. ఎప్పుడూ దురుసుగా జవాబు చెప్పడం చూడ లేదు. గడచిన 5 సంవత్సరాలుగా నేను బాగా చూశాను. ప్రతి విషయంలో ఒక హుందాతనం, చక్కటి భావస్ఫూర్తి ఉంది. ఏ ఒక్క చోట తొందరపడినట్లు నా ఎక్స్‌పీరియన్స్‌లో చూడలేదు. మరీ ముఖ్యంగా సురేష్ రెడ్డి గారి వ్యక్తిత్వం ఒకసారి ఆలోచన చేయవలసి వస్తే సమాజంలో అట్టడుగున ఉన్న వారికి, దళితులకు, వెనుకబడిన కులాలకు ప్రత్యేకమైన మేలు జరగాలని అభిలషించే వ్యక్తి. రైతాంగం సమస్యల పట్ల ప్రత్యేకమైన ఆలోచన ఉన్న వ్యక్తి. ప్రాంతీయ వెనుకబాటు తనాన్ని పూర్తిగా నిర్మూలించాలని, తెలంగాణా ప్రాంతానికి వెనుకబాటు తనం పోవాలంటే సేద్యపు రంగానికి నీటిని

గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందన్న విషయాన్ని చాలా గట్టిగా చాలాసార్లు సభలోనూ, బయటా కూడా మాట్లాడిన వ్యక్తి. మరీ ముఖ్యంగా గోదావరి జలాలపైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చాలా విషయాలు మాట్లాడారు.

12 వ శాసన సభకు సురేష్ రెడ్డి గారు చిన్న వయసులోనే ఎన్నిక కావడం అందులోనూ మనం అందరమూ కలిసి ఎన్నుకోవడం చాలా సంతోషమైన విషయం. వ్యక్తిగతంగా సురేష్ రెడ్డి గారు ఈ పదవిలో రాణించి స్పీకర్ స్థానానికే వన్నె తెస్తారన్న విషయంలో నాకు ఏమాత్రం అనుమానం లేదు. ఆయన చాలా మంచి క్రీడా కారుడు. క్రికెట్ బాగా ఆడతారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేసిన వ్యక్తి. బాగా ప్రావీణ్యం ఉన్న వ్యక్తి. మంచి అనుభవం ఉన్న వ్యక్తి. క్రికెట్‌లో ఒక లెవల్ దాటి పరిణితి చెందిన తరువాత అంపైర్ అవుతారు. ఆ విధంగా మంచి అంపైర్ గా ఈ రాష్ట్ర శాసన సభకు ప్రత్యేకమైన వన్నె తెస్తాడన్న నమ్మకం నాకు ఉంది. ఒక పార్టీకి సంబంధించి విప్‌గా ఉన్నప్పుడు మమ్ములను కలుపుకు పోవడమే కాకుండా ప్రతిపక్షంలో ఉంటూ అధికార పక్షంలో ఏ విషయం గురించైనా మాట్లాడినప్పుడు సమస్య పెద్దది కాకుండా సర్దుబాటు చేయగలిగిన వ్యక్తి. మంచి సమయస్ఫూర్తి ఉన్న వ్యక్తి. కాబట్టి ఆయన స్పీకర్‌గా ఉన్న 5 సంవత్సరాలు ఏ సమస్య వచ్చినా సర్దుబాటు చేసుకునే సత్తా ఉందని మనవి చేస్తున్నాను. ఇవ్వాళ ఒకసారి స్పీకర్ అయిన తరువాత పార్టీలో యాక్టివ్‌గా పని చేయడానికి అవకాశం ఉండదు. పార్టీలో పని చేయడానికి అవకాశం లేకపోతే పార్టీ కార్యక్రమాలు తన నియోజక వర్గంలో కూడా పని చేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి బాలకొండ నియోజక వర్గాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా గమనిస్తుందన్న విషయాన్ని ఇక్కడ మనవి చేస్తున్నాను. ఆ నియోజక వర్గానికి సంబంధించిన సమస్యల గురించి ఎవరినీ అడగవలసిన అవసరం లేదు. ఆ నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలను తీర్చడం మా ప్రభుత్వ బాధ్యత. ప్రతిపక్ష బాధ్యత. మేము అందరమూ కూడా మీ నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలపైన మీ ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తాను. పండిట్ జవహర్‌లాల్ గారు విఠల్ బాయ్ పటేల్, ఫ్రీ ఇండిపెండెన్స్ స్పీకర్ గారి యొక్క చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ 1957, మార్చి 8వ తేదీన ఒక మాట అన్నారు. '' The Speaker represents the House. He holds dignity of the House and the freedom of the House. It is right that It should be a honoured position and should be occupied always by men of outstanding ability and impartiality. '' మీరు అన్ని విధాలుగా ఇంపార్షియల్‌గా వ్యవహరిస్తారని, రాగద్వేషాలకు అతీతంగా ఉండడంలో అందెవేసిన చేయిగా ఉండాలని అందరినీ ఒకే పద్ధతిలో చూసుకుంటారని కోరుకుంటున్నాను. ప్రతిపక్షానికి కావలసిన విధంగా వారి యొక్క వాణిని వినిపించే విధంగా మీరు ప్రత్యేకమైన కృషి చేయండి. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. వారు ఏ రకమైన విమర్శ చేసినా వారి విమర్శ సద్విమర్శగా తీసుకుంటాము. దానిలో తేడా లేదు. వారికి కావలసిన విధంగా అవకాశాలు ఇవ్వండి. అందరికీ కావలసిన విధంగా పనులు జరిపించండి. ప్రభుత్వానికి సంబంధించిన పనులు జరిపించండి. ప్రత్యేకమైన పద్ధతిలో విశిష్టమైన పద్ధతిలో ఈ శాసన సభను ముందుకు తీసుకుపోవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11.20

శ్రీ యన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈరోజు అతి చిన్న వయసులో మీరు స్పీకర్ కావడం జరిగింది. 1959 మే నెలలో జన్మించిన మీరు, 45 సంవత్సరాల వయసులో అదే ' మే ' నెలలో స్పీకర్ పదవిని అలంకరించారు. ఇది ఈజీగా గుర్తు పెట్టుకోవడానికి వీలవుతుంది. అధ్యక్షా, మిమ్ములను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అధ్యక్షా, తమరు వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్ట్‌తో ఎంఏ చదివారు. నాల్గవసారి శాసనసభ్యునిగా గెలిచారు. నేను 1989 నుండి శాసనసభ్యునిగా ప్రతిపక్షంలోను, ముఖ్యమంత్రిగా అధికారపక్షంలోను వుండి ఈ శాసనసభలో మిమ్ములను చూశాను. చాలామంది కంటే భిన్నంగా మీరు మీ వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ, ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా ఆలోచిస్తూ వచ్చారు. మీరు యిటువైపు ప్రతిపక్షంలో వున్నప్పుడు మేము అధికారంలో వున్నాము. మీరు మాట్లాడే దానిలో తప్పకుండా విలువైన

పాయింట్ వుండే వుంటుందని, అందువల్ల తప్పకుండా వినాలనే పట్టుదల అధికార పక్షంలో వుండేది. మీరు ఏమి చేసినా పద్ధతి ప్రకారం చేయడం , సిన్సియర్‌గా ఎఫర్ట్ చేయడం , పట్టుదలతో వ్యవహరించడం జరిగింది.

తమరు అతి చిన్న వయసులోనే లైబ్రరీ కమిటీ అధ్యక్షునిగా, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ అధ్యక్షునిగా, ఎస్టిమేట్స్ కమిటీ సభ్యునిగా, ఎపిఐడిసి డైరెక్టర్‌గా వివిధ పదవులను అలంకరించారు. స్పోర్ట్స్‌కు సంబంధించి మీ పార్టీవారు చాలామంది వచ్చే పరిస్థితి లేకపోయినా మీరు చాలా స్పోర్టివ్‌గా, హుందాగా ముందుకు రావడం, అనేక విషయాలలో చొరవ తీసుకొని, అందరు ఎంఎల్ఏలతో కలిసి పార్టీలకు అతీతంగా పనిచేయడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగా మీ కాన్‌స్టిట్యుయెన్సీకి వచ్చినప్పుడు జిల్లా సమస్యలను, కాన్‌స్టిట్యుయెన్సీ సమస్యలను ఎంతో సమర్థవంతంగా నా దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగా ఇందూరు ఉత్సవాలకు మీ జిల్లాకు వచ్చినప్పుడు నాతోబాటు చాలామంది ఎంఎల్ఏలు కూడా వచ్చారు. '' మా జిల్లాలో అనకాపూర్ చక్కెర చాలా ఫేమస్, మీరు తప్పకుండా టేస్ట్ చేయాలి. అదేవిధంగా ఆర్మూరు పసుపు చాలా ఫేమస్. మీరు తప్పకుండా తీసుకుపోవాలి ముఖ్యమంత్రిగారూ '' అంటూ చాలా సందర్భాల్లో మీ జిల్లాను అన్ని రంగాల్లో ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేశారు. చాలాసార్లు నేను మీతో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు , శాసనసభ చర్చల్లో మీరు పాల్గొన్నప్పుడు గమనించినప్పుడు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల మీకున్న అంకితభావాన్ని గమనించాను. మీరు చాలా పట్టుదలతో సాగునీరు, త్రాగునీరు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో మంచి సూచనలను అనేక సందర్భాలలో యిచ్చారు. మీ జిల్లాలోని గుత్పా, అలీసాగర్, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పనులు పూర్తవుతే చాలా లాభం చేకూరుతుందనే విషయం మీరు చెప్పడం జరిగింది. ఈరోజు రాజకీయాలకు అతీతంగా మీరు స్పీకర్ స్థానంలో కూర్చున్నారు. ఆ విషయం ఈరోజు ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. తెలుగుదేశం పార్టీ సంఖ్యాపరంగా తక్కువగా వున్నప్పటికీ ప్రధాన ప్రతిపక్షంగా వున్నాము. మేము ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ఆ ప్రయత్నంలో మీరు పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నాను. మీరు ప్రతిపక్షంలో వుంటూ ఎంత హుందాగా వ్యవహరించారో, అదే హుందాతనంతో వుంటారని, ప్రతిపక్షంలో వున్న మాకు తగు అవకాశాలను కల్పించడంలో పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షా, చిన్న వయసులో మీరు ఈ పదవికి వచ్చారు. ఈ పదవికి హుందాతనాన్ని కలిగించవలసిందిగా కోరుతున్నాను. రాబోయే రోజుల్లో మిగతావారికి ఆదర్శప్రాయంగా వుంటూ , స్పీకర్ అంటే సురేష్‌రెడ్డి గారిలాగా వుండాలనే విధంగా,ఒక ఒరవడిని సృష్టించే విధంగా పనిచేయాలని కోరుతున్నాను. మేము ప్రతిపక్షపార్టీగా అన్ని విధాలా సహకరిస్తాము. ప్రతిపక్షానికి ఏ విధంగా తగు మర్యాద యివ్వాలో ఆ రకంగా యివ్వాలని ఆశిస్తూ మరొకసారి మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నూతనంగా 12వ శాసనసభకు సభాపతిగా ఎన్నికయిన మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అనేది మీలోవున్న కలుపుగోలు తనాన్ని, మంచితనాన్ని చె ప్పకనే చెబుతున్నది. రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ శాసనసభలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి, మీరు గతంలో శాసనసభ్యునిగా ప్రజాసేవ రంగంలో నిర్వహించిన పాత్ర, ప్రజల నుండి అందుకున్న ప్రశంసలు, వీటన్నింటిని మించి శాసనసభాపతిగా చక్కటి ప్రశంసలు అందుకోవాలని నేను వాంఛిస్తున్నాను. మీరు నిన్న నామినేషన్ వేసి స్పీకర్‌గా ఎన్నిక కాకముందే మీ ఆలోచన ఒకటి చెప్పారు. '' నేను యికపైన రాజకీయాలతో సంబంధం పెట్టుకోను. రాజకీయాలకు అతీతంగా వుంటాను'' అనే మాట చెప్పారు. ఇటీవలి కాలంలో మనం యిటువంటి మాటలు అరుదుగా వింటూ వున్నాము. ఒకప్పుడు ఈ దేశంలో స్పీకర్స్‌గా దేశ స్థాయిలో కానీయండి, రాష్ట్రాల స్థాయిలో కానీయండి చట్టసభలకు ఎంపికయిన వారు ఆటోమేటిక్‌గా పార్టీలకు రాజీనామా చేసి, పార్టీలతో ఎటువంటి సంబంధం లేకుండా వుండేవారు. ఇటీవలి కాలంలో దేశ వ్యాప్తంగా ఆ వాతావరణంలో మార్పు వచ్చింది. మరలా మీరు ఒక క్రొత్త ఒరవడిని సృష్టించారు. ఇది ఆదర్శప్రాయమైన ఒరవడిగా నేను భావిస్తున్నాను. ఈ ఒరవడిని సృష్టించిన తమను అభినందిస్తున్నాను. మరొక విషయం, దేశం మొత్తం మీద చట్టసభల పనితీరు పైన కొన్ని సందర్భాల్లో ప్రజలకు ఒక రకమైన ఏవగింపు, బాధ, ఆవేదన కలుగుతూ వుంది. అటువంటి వాతావరణంలో మార్పు తీసుకురావడానికి సభాపతిగా తాము, ఆయా

రాజకీయపార్టీల ప్రతినిధులుగా మేమందరం కూడా కలిసి రావడమే కాకుండా కలిసి ఆలోచించాలి. గతం గతః . ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించి ఈ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యక్రమాలు ఆదర్శవంతంగా నడుస్తున్నాయి. ప్రజాసమస్యల మీద దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కానివ్వండి, ప్రతిపక్షం కానివ్వండి,మిగతా పార్టీలు కానివ్వండి కలిసి పనిచేస్తున్నాయి అనే భావన ఒక ఆదర్శవంతమైన రీతిలో కలిగించడానికి తమరు కృషి చేయవలసిన అవసరం వుంది.ఆ కృషిలో మీరు ముందుండాలని, మీకు తోడుగా మేమందరం వుంటామని మనవి చేస్తున్నాను. నేను 1989 నుండి 1994 వరకు నేను శాసనసభలో సురేష్‌రెడ్డి గారిని చూస్తూ వుండే వాడిని. కోపం అనేది ఎప్పుడూ మీ దరిదాపులకు వచ్చేది కాదు. ఎటువంటి సమస్యనైనా దరహాసంతో స్వీకరించేవారు. మంచి చదువులు చదువుకొని, దానికి దీటుగా ఆచరణలో మీకున్న విజ్ఞానాన్నంతా జోడించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తూ వచ్చారు. ఆదర్శవంతమైన యువకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. భవిష్యత్తులో ఆపేరు ప్రతిష్టలు యినుమడించాలని మనఃపూర్వకంగా కోరుకుంటూ, సభా కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వంనుండి ఏ తోడ్పాటునైతే వాంఛిస్తారో, తోడ్పాటు ఎల్లవేళలా మీకు లభ్యం అవుతుందనే మాట మనవి చేస్తూ, మరొక మారు తమకు శుభం కలగాలని, మీ పదవీకాలం శోభాయమానంగా విలసిల్లాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, ఈరోజు సభా కార్యక్రమాలు ప్రారంభమైన తరువాత, మీ ఎన్నిక కొరకు ప్రతిపాదనలు సభ నలుమూలల నుండి వచ్చిన తరువాత , సభలోని అన్ని పార్టీల సభ్యులు హర్షధ్వానాల ద్వారా , అభినందనల ద్వారా తమను సభాధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు అందరి మన్ననలతో సభాధ్యక్ష పదవిని అలంకరించిన మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈసభలో యింకా చాలామంది కొత్తగా ఎన్నికై వచ్చినవారు వున్నారు. వారందరి తరపున, మా పార్టీ తరపున హృదయపూర్వక శుభాభివందనలు. గతంలో యిదే శాసనసభకు మీరు నాలుగుసార్లు ఎన్నికైన మహనీయులు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి, అనేక సమస్యల సుడిగుండాలనుండి బయటకు వచ్చిన వ్యక్తిగా ఈసభను ఏకత్రాటిపైన నడిపించగలరని ఆశిస్తున్నాను. మీరు నిష్పక్షపాతంగా , నిర్మొహమాటంగా అటు పాలక పక్షంలో కానివ్వండి, ఇటు ప్రతిపక్షంలో కానివ్వండి వున్నప్పుడు తమ భావాలను వ్యక్తీకరించిన మహనీయులు. ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షనాయకుడు కూడా ఒక మాట చెప్పారు. మీరు మొదటి నుండి మృదుస్వభావిగా, సౌమ్యశీలిగా , వివాదరహితునిగా పేరెన్నిక కన్నారు. తమరు అన్ని పార్టీల వారు హర్షించదగిన వ్యక్తియని నేను భావిస్తున్నాను. అయితే గతంలో యిదే శాసనసభలో వివిధ సమస్యలకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్న వ్యక్తిగా మీకు అపార అనుభవం వుంది. గతంలో శాసనసభాపతి స్థానాన్ని అలంకరించిన అనేకమంది వ్యక్తులు కొన్ని సందర్భాల్లో నిష్పక్షపాతంగా , నిర్మొహమాటంగా వ్యవహరించిన సందర్భాలను మనం చాలా శాసనసభల్లో చూశాము.

ఉ.11.30

మరి భవిష్యత్‌లో మీ నాయకత్వాన ఈ సభలో ప్రజా సమస్యలన్నింటిని నిష్పక్షపాతంగా చర్చకు చేపట్టి వాటి పరిష్కారం కొరకు మీ యొక్క పర్యవేక్షణ మరియు ఆశీస్సులు ఉండవలసిన అవసరం ఉంది. అట్లాగే ఈ సభలో చాల మంది కొత్తవాళ్ల శాసనసభ్యులుగా వచ్చారు. గతంలో నేను ఈ సభలో సభ్యుడిగా, లోక్‌సభ సభ్యుడిగా చూశాను. వీళ్లల్లో ఎవరయితే ఎక్కువుగా గోల చేయరో, ఎక్కువుగా లొల్లి చేయరో వారి మీద స్పీకర్‌గారి దృష్టి పడదు. గతంలో కూడ కొత్త శాసనసభ్యులు అనేక ప్రజా సమస్యలను సమర్థవంతంగా సభ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నించినా అవి సభ దృష్టికి రాకుండా తప్పిపోయిన సందర్భాలున్నాయి. కాబట్టి అన్ని వర్గాలకు చెందిన శాసనసభ్యులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చే విషయంలో మీరు వారి హక్కుల్ని కాపాడగలరని ఆశిస్తున్నాను. కొత్త శాసనసభ్యులకు ప్రత్యేకంగా ఒక ట్రెయినింగ్ ఇవ్వవలసిందిగా మీకు సూచిస్తున్నాను. ఈ శాసనసభలో గతంలో మనకు అనేక అనుభవాలున్నాయి. శాసనసభ సమయాన్ని వృధా చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అటు పాలకపక్షం గాని, ఇటు ప్రతిపక్షంగాని సభా సమయాన్ని విచ్చలవిడిగా వృధా చేస్తూ అసలు సమస్యలు పరిష్కరింపబడకుండా దాటవేసిన సందర్భాలు అనేకం మనకు అనుభవంలో ఉన్నాయి. కాబట్టి ఈ శాసనసభలో

కూడా అటువంటివి జరగకుండా  మీరు చాలా జాగ్రత్తగా మొదటి రోజు నుండే అందరి సభ్యులపైన కఠినమైన డిసిప్లిన్ విధించవలసిన అవసరం ఉంది.   కాబట్టి ఈ మొదటి రోజు నుండి మీరు ఆ మార్గంలో మమల్నిందరినీ  గైడ్ చేయవలసిన అవసరం కూడా ఉందని మీకు మనవి చేస్తున్నాను.

ఇది కొత్త సభ. ఈ సభను చూస్తుంటే, మొత్తంగా ఒక లాటరీ డబ్బాలో అందరిని మిక్స్ చేసిన విధంగా  రాష్ట్ర ఓటరు మహాశయులు  కొత్త కొత్త వాళ్లను, గతంలో ఉన్న వాళ్లను, లేని వాళ్లను అందర్నీ  ఈ సభకు పంపించారు.  ప్రతి జిల్లా నుండి, ప్రతి మండలం నుండి అనేక సమస్యలను సభ  ముందుకు తీసుకుని రావాలని సభ్యులందరూ ఉత్సాహంతో ఉన్నారు.  గత పాలకపక్షం ప్రజా సమస్యలను పరిష్కారం చేసే మార్గంలో కాకుండా, సమస్యలను కప్పిపుచ్చే ఉద్దేశ్యంతో, వాస్తవాలు బయటకు రాకుండా, సమస్యలు పరిష్కారం చేయని సందర్భాలు  మనం చూశాం .  అటువంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజానీకం ఎలాంటి జవాబు చెప్పాలో చెప్పారు.  కాబట్టి భవిష్యత్‌లో  ఈ పాలకపక్షం కూడా  ఆ విధంగా వ్యవహరించకుండా, ప్రతిపక్ష సభ్యుల విషయంలో కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

తరువాత, శాసనసభ సభ్యుల యొక్క హక్కుల్ని  పరిరక్షించడంలో, కాపాడటంలో, సభ్యులందరూ మా గౌరవం కాపాడపడింది, మా హక్కులు పరిరక్షించబడ్డాయని, శాసనసభ్యులుగా మా విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించగలిగామనే సంతృప్తి మీరు సభాపతిగా వారికి  కల్గించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.  సభలో జరిగే చర్చలు  ఫలవంతంగా జరిగేటట్లు చూసి, మంచి నిర్ణయాలు తీసుకోవాలని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

రాబోయే కాలంలో టి.ఆర్.ఎస్. పార్టీ మీకు అన్ని విధాల సహకరిస్తుంది, మీకు సంపూర్ణ సహాయాన్ని అందిస్తుందని, ఈ సభా గౌరవాన్ని కాపాడేందుకు మేము ఎల్లప్పుడూ మీ వెంట ఉంటామని హామి ఇస్తూ, ఈ అవకాశం  నాకు కలుగచేసినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, కొద్ది నిమిషాల క్రితమే తమరు సభాపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు సిపిఐ(ఎం) పక్షాన అభినందిస్తున్నాను.

స్పీకర్ స్థానానికి సంబంధించి అది చాల కీలకమైనది అని తమరికి బాగా తెలుసు.    ప్రత్యేకంగా ఎంతో గౌరవప్రదమైన స్థానం అది.  న్యాయవ్యవస్థకు, శాసనసభ వ్యవస్థకు సంబంధించి వస్తున్నటువంటి అనేక రకాల విషయాల్లో, వ్యవహారాల్లో దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల నిర్వచనాలు, అనేక రకాల విషయాలు చట్ట సభల ముందుకు వస్తున్నాయి.  వాటిని తమరు పరిశీలించి  వాటిని పరిష్కరించడంలో ఈ స్థానం ఎంతో  కీలకపాత్ర  వహిస్తుంది. హుందాతనాన్ని తీసుకొని వస్తుంది.

రెండవ అంశం ఏమిటంటే 11వ శాసనసభలో  తమరు ఇటు పక్షాన ఉండి, ప్రజలకు సంబంధించినటువంటి బాధల్ని, గాధల్ని , అనేక విషయాల్ని సభాపతి ద్వారా, ప్రభుత్వం చేస్తున్నటువంటి విషయాల్ని  ప్రభుత్వానికి తెలియచేసినపుడు ఎంత మంది మెచ్చుకున్నా, ఎంత మంది నొచ్చుకున్నా, లెక్క చేయకుండా కౌల్ అండ్ షక్టర్ నిర్వచనాలు ఉన్నప్పటికీ, మన పద్ధతిలో  వాటిని అన్వయింపచేసుకుని ప్రజలకు సంబంధించిన సమస్యల్ని నిర్భయంగా ఆ స్థానం ద్వారా తెలియచేసిన పరిస్థితి తమరి దగ్గర ఉంది. ఆ విధంగా ప్రతిపక్షంలో ఉండి మీరు బాధలన్నీ అర్థం చేసుకున్నారని నేను భావిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సంబంధించి చరిత్రను మనం ఒకసారి పరిశీలిస్తే,  యనమల రామకృష్ణుడు తరువాత అతి చిన్న వయస్సులో  మీరు శాసనసభాపతిగా ఎన్నికయ్యారు.  ప్రత్యేకంగా స్పీకర్ స్థానం  అంటే, it is the custodian of the

legislators. ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చే సందర్భంలో, ప్రతి విషయంలో మాకు ఇవ్వవలసిన సహాకారాన్ని అందిస్తారని చెప్పి ఆశిస్తున్నాం.

అదే రకంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము ప్రత్యేకంగా చెప్పేదేమిటంటే ఆంధ్ర దేశ ప్రజలు అనేక చిక్కులతో సతమవుతున్నారు. వాటి పరిష్కారంలో నిర్మాణాత్మకమైన, ఆచరణాత్మకమైనటువంటి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఇవ్వవలసిన బాధ్యత మా మీద ఉంది. కాబట్టి కీలకమైన ఆ సభాపతి స్థానం ఎంతో ఉపయోగపడాలని ఆశిస్తూ , మీరు ఆ రకంగా ఆ స్థానానికి వన్నె తీసుకొనివస్తారని మేము భావిస్తున్నాము. అన్ని రకాల రాజకీయ అనుభవంతో, శాసనసభ నిబంధ నలను తరచూ పరిశీలించేటటువంటి వ్యక్తులైన మీరు ఇంకా కొత్త రకమైన విషయాల్ని మీ హయాంలో పరిశీలించగలరని ఆశిస్తున్నాను. గతంలో యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు శాసనసభ్యులకు సంబంధించి ఎథిక్స్ కమిటీని రూపొందించారు. అప్పుడు నిబంధనలను ఖచ్చితంగా అమలు చేశారు. ఆ తరువాత క్రమంలో అది జరగలేదు. అది జరగవలసిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే ఎవరు చెప్పిన దాంట్లో సత్యం ఉంది, ఎవరు చెప్పిన దాంట్లో అసత్యం ఉందో మనకు అర్థమవుతుంది. కాబట్టి వాలంటరీగా అటువంటి పరిస్థితిని తీసుకొని రావాలని కోరుతున్నాను. మీకు గతంలో అనుభవం ఉంది. అనేక బిల్లులను చర్చించే సమయంలో మీరు పార్టిసిపేట్ చేసినపుడు మీ ప్రక్కనే ఫ్లోర్ లీడర్‌గా నేను మీతో పార్టిసిపేట్ చేశాను. అనేక విషయాలు గురించి చర్చించాము. కాబట్టి ఇప్పుడు సభాపతిగా బిల్లుల గురించి చర్చించే విషయంలో ప్రజలకు ఈ సభ ద్వారా న్యాయం జరిగే విధంగా మీరు వ్యవహరిస్తారని ఆశిస్తూ, అదే విధంగా ఈ సభ ద్వారా ప్రజలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చే విషయంలో కూడా మీకు మా సహాకారం ఇస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఉ. 11.40

అదే పరిస్థితులలో మీరు కూడా ప్రతిపక్ష స్థానంలో ఉండి, ఇప్పుడు సభాపతి స్థానంలో ఉండి ఆ విషయాలు గమనిస్తారని ఆశిస్తూ, మీరు అన్ని రకాలుగా ఔన్నత్యంతో ఎదగాలని, ఔన్నత్యంతో నడవాలని మనసారా కోరుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం) : అధ్యక్షా, మిమ్ములను శాసనసభకు ఏకగ్రీవంగా సభాపతిగా ఈ సభ ఎన్నుకోవడం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మిమ్మల్ని అభినందిస్తున్నాను. శాసన సభలో మొట్టమొదట 1989లో మీతో కలిసి ఎన్నిక కావడం, అప్పటి నుంచి అధికారంలోనూ, ప్రతిపక్షంలోనూ అనేక సందర్భాలలో అనేక నిర్ణయాలు తీసుకోవడంలోను, అనేక చర్చలలో పాల్గొనడంలోనూ మీతో కలిసి పని చేసే అవకాశం నాకు దొరికింది. 1989లో నేను మంత్రిగా నిజామాబాదు జిల్లాకు ఆనాడు ఇన్‌ఛార్జిగా ఉన్నపుడు మీతో కలిసి పని చేయడం జరిగింది. మీరు ధనవంతుల కుటుంబానికి చెందినప్పటికీ గ్రామీణ ప్రాంతంలో అట్టడుగు వర్గాలతో మీకున్న సంబంధాలు శాసన సభ్యునిగా నేను చూశాను. ఆ సంబంధాల వల్లనే బహుశా మీరు నిరాటంకంగా నాలుగు సార్లు గెలవడానికి దోహదం చేసిందని, మీ పట్ల విశ్వాసం పెరుగుతూ ఉందని అర్థం అవుతోంది. చట్ట సభలో ప్రత్యేకంగా ఇటువంటి బాధ్యత నిర్వర్తించడంలో మీరు అందరినీ ఆకట్టుకుంటారన్న విశ్వాసం ఉంది. నిన్న పత్రికలలో సురేష్ రెడ్డి గారు సభాపతి కాబోతున్నారని వార్తలు వచ్చినపుడు బయట సభా కార్యక్రమాలు పరిశీలిస్తున్న వారు చాలా మంది సరైన వ్యక్తిని సభాపతిగా ఎన్నుకోబోతున్నారని చెప్పారు. ఇది మా అభిప్రాయం కాదు. బయట ఉన్న వారు కూడా ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. ఈ సభ గౌరవం తప్పనిసరిగా పెంపొందుతుందని విశ్వాసం మాకు ఉంది.

ఈ సభ ఈ సారి ఒక ప్రత్యేకత సంతరించుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 11 – 12 పార్టీల రిప్రజెంటేటివ్స్ ఈసారి వచ్చారు. వారందరికీ అవకాశాలు ఇవ్వాలని, వారి వాదనలు కూడా వినాలని కోరుతున్నాను. అలాగే సభా నాయకులు ఇప్పుడే చెప్పారు. ప్రతిపక్షాలకు సముచితమైన సమయాన్ని ఇవ్వండని కోరుతూ, ఒక అడుగు ముందుకు వేసి,

డిగ్నిఫైడ్‌గా సభను నడిపించడానికి, ప్రతిపక్షాల వాణిని వినిపించడానికి అవకాశం ఇవ్వాలని చెప్పారు. ప్రతిపక్షాల వాణిని వినిపించాల్సిన అవసరం ఉంది. అనేక వాదనలు దీని మీద వచ్చాయి గతంలో. కాబట్టి ఎటువంటి అపవాదులు లేకుండా మీరు చర్యలు తీసుకుంటారన్న విశ్వాసం మాకుంది. నేను విజ్ఞప్తి చేసేది ట్రెజరీ బెంచీలలో ఉన్న వారి సంఖ్య కూడా చూడండి. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ పని తీరు, శాసనసభలో వారు రిప్రజెంట్ చేసే విధానం అంచనా వేసే పరిస్థితి బయట వచ్చింది. మా పార్టీలో చాలా మంది యువకులు, ఇంకా పెళ్లి కాని వారు కూడ ఉన్నారు. వారికి మంచి భవిష్యత్తు ఉంది. వారికి కూడా సంఖ్యను బట్టి అవకాశం ఇవ్వాలి. అధికార పార్టీ కనక వారికి అవకాశాలు ఇవ్వనక్కర లేదని అంటే వారు నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకుని అప్‌కమింగ్ లీడర్సుకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అతి పిన్న వయసులో మీరు సభాపతిగా ఎన్నిక కావడం ద్వారా అనేక మంది యువకులకు ఇది ఒక ఇనిస్పిరేషన్ అవుతుంది. మేము కూడా కావచ్చుననే సంకేతం వారికి ఇచ్చింది. వారు కూడా ఉత్సాహంగా పాల్గొనడానికి మీ ద్వారా అవకాశం వచ్చింది. ఈ గౌరవం మీకు చిన్న వయసులో వచ్చిందని అనుకోవడం లేదు. సరైన వయసులోనే మీకు వచ్చిందని అనుకుంటున్నాను. మీరు అనేక మందికి ఆదర్శవంతులు కాబోతున్నారు. సభలో మీరిచ్చే సూచనలు ముందు ముందు సభలకు కూడా ప్రయోజనకరం అవుతుందని ఆశిస్తూ, మీరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేస్తూ, మీకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఈ రోజు 12వ శాసన సభాపతిగా మీరు అన్ని వర్గాల, అన్ని పార్టీల సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షించదగ్గ పరిణామం. ఈ సభను భవిష్యత్తులో మంచి సాంప్రదాయ పద్ధతిలో నడిపిస్తారని ఆశిస్తున్నాను. ప్రత్యేకంగా మా కమ్యూనిస్టు పార్టీ నుంచి అభినందనలు తెలియజేస్తున్నాను.

నేను కూడా కొత్తగా ఎన్నికయ్యాను. గతంలో బాల్కొండ ప్రాంతంలో పర్యటించాము. అనేక సందర్భాలలో మీ గురించి విన్నాము. మీరు బడుగు, బలహీన వర్గాల వారి సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు విన్నాము. రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు విన్నాము.

ఏది ఏమయినప్పటికీ, స్పీకరు పదవి అనేది పెద్ద ముళ్ల కిరీటం. నేను కూడా మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నాను. అన్నీ చూశాము. అనేక రకాల ప్రశ్నలు, అనేక సమస్యలు ముందుకు వస్తాయి. ఈ సమస్య లన్నింటినీ సామరస్య పూర్వకంగా, ఒక మంచిని పెంచే వైపు, అన్ని వర్గాలకు, అన్ని పార్టీలకు అవకాశాలు ఇచ్చే పద్ధతిలో నిష్పక్షపాతంగా సభను నిర్వహించవలసిన అవసరం ఉంది. ప్రధానంగా ఆంధ్ర రాష్ట్రం అనేక సమస్యలలో ఉంది. కరువుతో, రైతుల ఆత్మహత్యలతో, పెండింగ్ ప్రాజెక్టుల సమస్యలతో సతమతం అవుతూ ఉంది. ఈ సమస్యలు రోజు రోజుకూ మరింత వాడిగా వేడిగా సభలో చర్చించే అవకాశం ఉండవచ్చు. అందువల్ల ప్రతిపక్షం, అధికార పక్షం అనేది చూడకుండా ప్రజల పక్షాన, ప్రజల సమస్యల పరిష్కారం ఈ సభ ద్వారా జరగాలని, శాసన సభ సమయం వృధా కాకుండా కార్యక్రమాలు చేసుకోవడం ద్వారా సమన్వయంతో ముందుకు పోవాలని, యువకుడిగా, విద్యావంతుడిగా, ఉత్సాహవంతుడిగా అందరి మన్ననలు పొందే విధంగా భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని, శాసనసభకు ఒక వన్నెను తీసుకురావాలని, సభ పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని సభాపతిగా మరింత హుందాతనంతో ప్రవర్తిస్తారని ఆశిస్తూ, రానున్న 5 సంవత్సరాల కాలంలో ఆ విధంగా పని చేయాలని, ఆందుకు మా వంతు బాధ్యత మేము నిర్వర్తిస్తామని, మా సహాయసహకారాలు అందిస్తామని తెలియజేస్తున్నాను. మీరు అన్ని పార్టీలను సమానంగా చూస్తారని ఆశిస్తూ మీకు ప్రత్యేకంగా మా వైపు నుంచి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, శాసనసభకు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నిక అయిన మీకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. 1989వ సంవత్సరం నుంచి శాసనసభ్యునిగాను, అదే విధంగా మంచి

మిత్రునిగా, శ్రేయోభిలాషిగా, మంచి అనుభవం ఉన్న మంచి వ్యక్తిగా నాకు పరిచయం కావడమే కాకుండా ఈ సభలో చాలా సంవత్సరాలు మీతో బాటు కలిసి పనిచేయడం జరిగింది. శాసన సభలోనే కాకుండా బయట అనేక సందర్భాలలో రాజకీయాలకు అతీతంగా స్నేహంగా ఉంటూ, మంచి స్నేహాన్ని పంచిన ఒక వ్యక్తి ఈ రోజు శాసనసభాపతి కావడం అనేది పర్సనల్‌గా నాకు చాలా ఆనందకరమైన విషయం.

ఉ.11.50

ప్రత్యేకంగా ధన్యవాదాలు, అభినందనలు తెలియపర్చడం కాకుండా ఈ శాసనసభను ఒక డిగ్నిటీతో, డెకోరం మెయిన్‌టెయిన్ చేసే విధంగా నడపవలసిన బాధ్యత శాసనసభాపతి పైన వుంటుంది. ఎప్పటికప్పుడు అనేక సమస్యలు యిరుపక్షాల నుండి వచ్చినప్పుడు నిష్పక్షపాతంగా, శాసనసభా వ్యవహారాలకు సంబంధించిన సాంప్రదాయాలు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు అనుగుణంగా హుందాగా శాసనసభను నడిపించడంలో మీరు తప్పకుండా కృతకృత్యులు కాగలరని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా నిన్న జరిగిన చిన్న సంఘటనను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. I want to go on record. ఎవరినో విమర్శించాలని కాదు. శాసనసభ సాంప్రదాయాలను , రూల్స్‌ను తప్పుతూ వున్నప్పుడు సభ దృష్టికి తీసుకువచ్చే లిబర్టీ, హక్కు ప్రతి శాసనసభ్యునికి వుంది. స్పీకర్ పదవికి మన సాంప్రదాయం ప్రకారం అందరం నామినేషన్స్ వేస్తూ వుంటాము. అన్ని పార్టీలు నామినేషన్స్ వేసిన తరువాత మన సాంప్రదాయం ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నుకునే సాంప్రదాయం గత కొన్ని సంవత్సరాలుగా వస్తూ వుంది. అటువంటి సాంప్రదాయం యిప్పుడు కూడా పాటించాము. ఇది అందరూ సంతోషించవలసిన విషయం . నిన్న జరిగిన స్వల్ప సంఘటన సాంప్రదాయాలకు కొంత విరుద్ధంగా వుందనేది నాయొక్క సబ్‌మిషన్. ఎందుచేతనంటే స్పీకర్ ఎలక్షన్స్‌కు సంబంధించిన నామినేషన్స్ ఆఫీస్‌లో వేయవలసి వుండగా, యిక్కడ శాసనసభలో వేయడం అనేది అంత సందర్భోచితంగా నాకు అనిపించడం లేదు. ఆఫీస్‌లో సెక్రటరీ గారి ముందు నామినేషన్స్ వేయాలని రూల్స్ చెబుతున్నాయి. హౌస్‌లో మొదటి రోజు ఓత్ అండ్ అఫిర్మేషన్ జరిగేటప్పుడు , అందులో ఎటువంటి బ్రేక్ రాకూడదు. First day is allocated only for taking oath and affirmation. కానీ బ్రేక్ వచ్చింది. భవిష్యత్తులో యిటువంటివి పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం వుంది కాబట్టి ఫర్ యిన్‌ఫర్మేషన్ నేను చెబుతున్నాను. I want to go on record. మూడవ వ్యక్తి ఓత్ తీసుకునే ముందు ఆపడం జరిగింది. ప్రోటెమ్ స్పీకర్‌కు రెండే ప్రధాన బాధ్యతలు వుంటాయి. ఒకటి సభ్యుల ప్రమాణస్వీకారం జరిపించడం, రెండవది స్పీకర్ ఎలక్షన్ కండక్ట్ చేయడం . ప్రోటెం స్పీకర్‌గా వున్న వారు జరుగుతున్న ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిలిపి వేసి, మధ్యలో నామినేషన్స్‌ను హౌస్‌లో తీసుకునే సాంప్రదాయం కొత్తగా ప్రవేశపెట్టారు. భవిష్యత్తులో యిటువంటివి జరగకుండా చూడవలసిన అవసరం వుందని సభ దృష్టికి తమద్వారా తీసుకువస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే మనకు సాంప్రదాయాలు, రూల్స్, రెగ్యులేషన్స్, రాజ్యాంగం అన్నీ వున్నాయి. కాబట్టి వాటన్నింటికి కట్టుబడి వుండవలసిన అవసరం వుంది. ఆ విధంగా వుంటే బాగుంటుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను తప్ప , విమర్శించాలనేది నా అభిమతం కాదు. I just want to bring it to the notice of the House and to the Hon'ble Speaker. అధ్యక్షా, తమకు తప్పకుండా అభినందనలు తెలియపరచాలి. ఎందుచేతనంటే తమకు అపారమైన అనుభవం వుంది. పిన్న వయస్కులైనప్పటికీ శాసనసభలో, బయట కూడా చక్కటి మనస్తత్వంతో తమరు ప్రవర్తించడం నేను మొదటినుండీ గమనిస్తున్నాను. తమరు చక్కటి స్నేహశీలి. ఎక్కువగా రూల్స్‌కు, సాంప్రదాయాలకు కట్టుబడి వుంటారు. ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష వున్న మీరు ఈరోజు శాసనసభాపతి కావడం వల్ల ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుంది. శాసనసభ్యులందరం ఈ రాష్ట్రాన్ని రిప్రజెంట్ చేస్తున్నాము. ఈ హౌస్‌కు మీరు రిప్రజెంట్ చేస్తున్నారు. ఈ శాసనసభలోని సభ్యులందరికీ మాట్లాడే అవకాశమే కాకుండా , వారియొక్క భావాలను, ఆలోచనలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం కల్పించవలసిన బాధ్యత సభాపతి మీద వుందనేది ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా కొన్ని కొన్ని సంఘటనలు యింతకుముందు కూడా జరిగాయి. అంతకుపూర్వం ఎక్కువగా కూడా జరిగాయి. మన రాష్ట్రాల చట్టసభలను కానివ్వండి, మన దేశ చట్టసభలను కానివ్వండి

చూసినట్లయితే వాటి పనితీరును మెరుగుపరచడం కోసం కొన్ని రిఫార్మ్స్ చేయవలసిన అవసరం వుంది. అధ్యక్షా తమకు తెలుసు, మనం కొంత చేశాము. కొంతమంది సభ్యులు చెప్పినట్లుగా మనకు లైవ్ టెలికాస్ట్ కొన్ని సందర్భాల్లో వస్తూ వుండగా మరికొన్ని సందర్భాల్లో రావడం లేదు. శాసనసభలో జరిగేది తెలుసుకునే హక్కు ప్రజలకు కల్పించవలసిన ఆవసరం వుంది. ప్రత్యేకంగా అటువంటిహక్కు కల్పించే బాధ్యత స్పీకర్ గారికి వుంటుంది కాబట్టి లైవ్ టెలికాస్ట్‌కు ఎటువంటి బ్రేక్ రాకుండా కంటిన్యూ చేయడం అనేది చాలా ప్రధానవిషయం .ఇంకా కొన్ని రిఫార్మ్స్ మనం తీసుకురావలసిన అవసరం వుంది. తమరు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఆదర్శవంతమైన శాసనసభాపతిగా వుండాలనుకుంటున్నట్లుగా చాలా చక్కగా చెప్పడం జరిగింది. దానికి సంబంధించి ఈ శాసనసభలో కొన్ని రూల్స్ జరగవలసిన అవసరం వుంది. కొంతవరకు జరిగాయి. చక్కటి నైతిక విలువలతో శాసనసభ జరిగేవిధంగా తమరు దృష్టిపెట్టి ఆ విధంగా నడిపించగలుగుతే ప్రజలు నమ్మి పంపినందుకు, వారి ఆశయాలు నెరవేరతాయి. తమకు అపారమైన అనుభవం వుంది. లీడర్ ఆఫ్ ది హౌస్ ఇందాకే చెప్పారు, మీరు బ్యాటింగ్ మరియు బౌలింగ్ కూడా చక్కగా చేయగలరని. మీరు యిప్పుడు ఎంపైర్‌గా కూడా చేస్తున్నారు. క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ గురించి వింటూ వుంటాము. అటువంటి సందర్భాలు రాకుండా చూడవలసిన బాధ్యత మీ మీద వుంది. ఇంతకుముందు కొన్ని సందర్భాల్లో కొంతమంది స్పీకర్స్ బాధతో కన్నీరు కార్చిన సందర్భాలు వున్నాయి. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. అటువంటి సందర్భాలు రాకుండా ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రజల వాయిస్ తెలియపరచే విధంగా అందరికీ సరియగు అవకాశం, టైమ్ యివ్వడమే కాకుండా , తమరి హయాంలో ఈ శాసనసభ ఒక ప్రత్యేకమైన డిగ్నిటీని పెంచుకుంటూ, అందుకు కావలసిన రిఫార్మ్స్ చేపట్టవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరావు: అధ్యక్షా, నేను మొట్టమొదటిసారిగా ఈ శాసనసభలో ప్రవేశించాను. పార్లమెంట్‌లో ఒక సాంప్రదాయం వుంది మెయిడెన్ స్పీచ్ అనేది. ఇప్పుడు కూడా నాది మెయిడెన్ స్పీచ్. మీకు అభినందనలు తెలియజేయడం కోసం స్పీచ్ యిస్తున్నాను. దీన్ని మెయిడెన్ స్పీచ్‌గా చెప్పుకోవచ్చు. చాలా సంతోషం . ఒక మంచి వ్యక్తిని ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నుకోవడం జరిగింది. మీరు నిన్న స్టేట్‌మెంట్ యిచ్చారు. అదే భావంతో ముందుకు పోండి. ఈ హౌస్‌ను సాంప్రదాయానుసారంగా, శాంతియుతంగా ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మీపై వుంది. రామకృష్ణుడు గారు చెప్పినట్లుగా లైవ్ ప్రొసీడింగ్స్ వస్తున్నాయి. నేను పిసిసి ప్రెసిడెంట్‌గా వుండగా, అంతకుముందు కూడా లైవ్ ప్రొసీడింగ్స్ చూస్తూ వుండే వాడిని. కొన్ని సందర్భాల్లో ప్రొసీడింగ్స్ సరిగా జరగలేదు. ప్రజలు అసహ్యించుకునే రీతిలో జరిగింది కాబట్టి యికముందు ఆ రకంగా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపైన, ప్రతిపక్ష నాయకుడి పైన, అధికార పార్టీ పైన వుంది. నేను యింతకుమునుపు, నిన్న కూడా చెప్పాను. నామిత్రులు చంద్రబాబునాయుడు గారికి, రాజశేఖరరెడ్డి గారికి కూడా చెప్పాను. మనం వస్తూ పోతూ వుంటాము. ఈ మధ్య ఒక ఫంక్షన్‌లో కూడా చెప్పడం జరిగింది.

మ.12.00

నేను గతంలో ఒక మాట చెప్పాను. '' చంద్రబాబూ, నువ్వు మా రాజశేఖర రెడ్డిగారి సీట్లో కూర్చుంటే బాగుంటుంది, రాజశేఖర రెడ్డి గారు మీ సీట్లో కూర్చుంటే బాగుంటుందని చెప్పాను. అది పూర్తయినందుకు నాకు చాలా సంతోషంగా వుందని మనవి చేస్తున్నాను. అది అంత తొందరగా పూర్తవుతుందని నేను అనుకోలేదు. ఏమైనా నా యాంబిషన్ పూర్తయినందుకు నాకు చాలా సంతోషంగా వుంది.

కాని నేను ఒక్క విషయాన్ని ఈ సందర్భంగా అందరికీ మనవి చేయదలచాను. ప్రజాస్వామ్యంలో ప్రజల ఇష్టప్రకారంగా జరుగుతుంది. వారి ఇష్టప్రకారం మంచి పనులు చేసిన వారిని వారు మెచ్చుకుంటారు, ఆహ్వానిస్తారు. మంచిపనులు చేయనపుడు అటువంటి నాయకులను రిజక్ట్ చేస్తారు. గతంలో చాలామంది చెప్పడం జరిగింది, ఏదో అయిపోతుంది, ఇంటికి పంపుతారని. ఇంటికి పంపే కార్యక్రమమేమీ వుండదు. కాని వారిని ప్రతిపక్షంలో కూర్చోపెట్టాలని కూర్చోపెట్టారు. ప్రతిపక్షంలో

వున్నప్పటికీ బాధ్యతాయుతంగా వుండవలసి వస్తుంది. You have to contribute not only to the debate. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిగారితో సహా మీరు కూడా కృషి చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా మా నాయకుల మీద కూడా బాధ్యత వుంది.

చాలా రోజులు వారు అపోజిషన్ లీడర్‌గా వున్నారు. దాని మీద కార్టూన్స్ కూడా వచ్చాయి. '' అయ్యా మనం అధికార పార్టీ వాళ్లం, అపోజిషన్ వారి సీట్లలో కూర్చోకూడద''ని కార్టూన్స్ వేస్తున్నారు. అదే కాకుండా ఇటు రాజశేఖర రెడ్డిగారు కాని, అటు చంద్రబాబు గారు కాని ఎవరైనా బాధ్యతాయుతంగా డిబేట్‌లో పార్టిసిపేట్ చేయాలి. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. మనం అందరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఇక్కడకు వచ్చాము. ప్రజల యొక్క కష్టాలు ఏమిటి, వాటిని తొలగించడానికి మనం ఏమి చేయాలనే సూచనలను కూడా సభ దృష్టికి తీసుకురావాలి. కాబట్టి ఆ విధంగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. అందుకోసం కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ వుండాలి. మీరు ఆ విధంగా చేసిన క్రిటిసిజాన్ని మేము కూడా సహృదయంతో తీసుకున్నపుడు ఈ సభలో డిబేట్స్ సరిగ్గా జరుగుతాయి. దయచేసి సభను ఫిష్ మార్కెట్ చేయవద్దు. నేను యువజన నాయకుడిగా వున్నపుడు పార్లమెంట్‌లో ఒకసారి జవహర్‌లాల్ నెహ్రు గారు '' ఈ పార్లమెంట్ ఫిష్ మార్కెట్ అయిపోయిందని'' ఎంతో ఆవేదనతో చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి.

తరువాత మీ విషయానికి వస్తే, మీ తాతగారు హనుమంతరెడ్డిగారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు, చెన్నారెడ్డిగారు పంచయతీరాజ్ మినిష్టర్‌గా వున్నప్పటి నుండీ మీ కుంటుంబంతో మాకు సన్నిహిత సంబంధాలు వుండేవి. నేను అప్పుడు యువజన కాంగ్రెస్‌లో వున్నాను. మా బోర్డర్స్, మీ బోర్డర్స్ కూడా కలిసాయి. మనం నైబర్స్‌మి. అంతే కాకుండా ఇక్కడ కూడా నైబర్స్‌గా వున్నాము, కలిసే వున్నాము కాబట్టి అది కూడా సంతోషంగా వుంది. మీరు స్పీకర్ కావడం చాలా సంతోంగా వుంది. ఒక యువకుడిగా, నాకు తెలిసినంత వరకూ ఈ దేశంలో ఇంత చిన్న వయసులో మీరు స్పీకర్ అయినట్లుగా ఇంకెవరూ అయిన సందర్భం నాకు కనిపించలేదు. మీకు ఆ అదృష్టం కలిగింది. మంత్రిగా వుండి పనిచేయాలనే ఉత్సాహం కూడా వుంది. అయినా మీకు చక్కని అవకాశం దొరికింది కాబట్టి ఇంకా బాగా రాణిస్తారు.

స్పీకర్ అంటే రిటైర్ అయిపోయినట్లే అనే ఉద్దేశ్యం కరెక్ట్ కాదు. Although, you have declared that you do not belong to any party so far as conducting business is concerned yes, it is the concept. కాని పార్టీకి దూరంగా వున్నాను, ఏదో అయిపోయింది అని అనుకుంటే అది కరెక్ట్ కాదు. ఏమైనా నేను ఒకటి చెబుతున్నాను. మేమందరం కూడా మీకు సహకరిస్తాము. మీరు చాలా మంచివారు, చాలా చక్కటి స్వభావం, సాంప్రదాయకమైన కుటుంబం. మీ కుటుంబాన్ని మీ తాతగారు వున్నప్పటి నుండీ చూస్తున్నాము. హనుమంత రెడ్డిగారిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా చూసాను, అటువంటి కుటుంబానికి చెందిన వారు మీరు. మీరు తప్పకుండా సక్సెస్ అవుతారని ఆశిస్తున్నాను. మనం ఆ పక్షం, ఈ పక్షం అని అనుకోకుండా మన ప్రవర్తనని సక్రమంగా వుంచుకుందాం. బయట ప్రపంచం మనల్ని చూస్తోంది, వారు బాధ పడుతున్నారు. అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారి సమస్యలను ఏ విధంగా పరిష్కారం చేయాలి అనేది ఆలోచన చేసి ఆ విధంగా పరిష్కారం చేద్దాం. వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నాలు చేద్దాము. కాని ఇక్కడ టైమ్ అంతా వేస్ట్ చేసుకోకుండా ఇప్పటికైనా మంచి సాంప్రదాయాలను నెలకొల్పాలని కోరుకుంటూ, తమరికి మరొక్కసారి అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبر الدین اویسی ۔ محترم اسپیکر صاحب میں مجلس اتحادالمسلمین پارٹی کی جانب سے اور ہمارے ساتھی ارکان اسمبلی کی جانب سے آپ کو دلی کی گہرائیوں سے اس بارھویں اسمبلی کے اسپیکر کے انتخاب پر مبارکباد دیتا ہوں۔ میں یہ بھی امید کرتا ہوں کہ آپ اس ایوان کی کاروائیوں کو اچھے اور خوشگوار ماحول میں چلائیں گے ۔ میں یہ بھی ضرور کہونگا کہ آپ کی شخصیت سے پرانے زمانے' پرانے طریقے اور پرانے دور کے لوگوں کی طرح خلوص اور محبت جھلکتی ہے ۔ میں یہ کہوں تو بیجا نہ ہوگا کہ آپ آندھراپردیش قانون ساز اسمبلی کی تاریخ میں سب سے کم عمر اسپیکر منتخب ہوئے ہیں ۔ اس پر بھی میں آپ کو دلی مبارکباد دیتا ہوں اور یہ بات ضرور کہونگا کہ میں جب پہلی مرتبہ گیارہویں اسمبلی کے انتخابات میں بحیثیت رکن اسمبلی منتخب ہوکر آیا تھا اس وقت ہر قدم پر آپ کی رہنمائی حاصل کی تھی اور یہ بھی کہونگا کہ ہمارے قائد اسد الدین اویسی صاحب نے بھی ایوان میں کسی مسئلہ پر بات کرنے سے قبل آپ سے مشورہ کرلیا کیا کرتے تھے ۔ میں امید کرتا ہوں کہ مستقبل میں بھی ہمارے ساتھ آپکا تعاون رہے گا ۔ آپ بخوبی مسلمانوں اور پچھڑے ہوئے طبقات کے مسائل سے بخوبی واقف ہیں اور جب ان مسائل کو ایوان میں پیش کریں گے تو آپ زیادہ سے زیادہ وقت دیتے ہوئے ہمارے ساتھ تعاون کریں گے۔ پھر ایکبار میں اور ہماری پارٹی کی جانب سے آپ کو دلی مبارکباد پیش کرتا ہوں ۔

. . . . ____________

I once again extend my hearty congratulations to you for getting elected as Speaker of the XII Legislative Assembly. Lastly, I would like to conclude by saying that we look upon you with a lot of hope and expectation. I would say that you are the hope and aspiration for the young politicians. You are the aspiration for young legislators. We come to the House with a lot of hope and expectation that we will get ample chances very differently and we also look upon you as a bridge between the young and the senior leaders. I hope that you give us all the support and guidance and also at times be lenient if we commit any mistake. I thank you very much for giving me this opportunity.
మ.12.10

మిస్టర్ స్పీకర్ః చాలా మంది సభ్యులు మాట్లాడాలని ఉన్నారు. My only request to all of you is kindly be brief.

శ్రీ డి. శ్రీనివాస్ః ఈరోజు చాలా శుభదినం. ప్రత్యేకంగా నేనెంతో గర్వంగా భావిస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు స్పీకర్ కావడంవల్ల మా జిల్లాకే వన్నె వచ్చింది. స్పీకర్ పదవినికానీ, డెప్యూటీ స్పీకర్ పదవినికాని ఇంతవరకూ మా జిల్లా నుండి ఎవరూ అలంకరించలేదు. సురేష్‌రెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనే మాట విశేషమే . ఏకగ్రీవంగా ఏ విధంగా ఎన్నికయ్యారనేది ప్రశ్న. అధికార పార్టీకి బాగా మెజారిటీ ఉన్నప్పుడు, అనధికార పార్టీలో మొట్టమొదటి కార్యక్రమంగా పెద్దగా పట్టించుకోకపోవచ్చు, లేదా వదిలిపెట్టవచ్చు. లేదా టోకెన్ ఎలక్షన్‌గా ఫైట్ చేయవచ్చు. అందరూ ఒప్పుకున్నారు. అన్నిపార్టీల అక్సెప్టబిలిటీ ద్వారా అందరి హృదయపూర్వక మన్నన ద్వారా ఎలక్ట్ కావడం విశేషం. ఆ రకంగా వారు అయ్యారంటే గత మూడు పర్యాయాలు అసెంబ్లీలో ఉండి వారెంతో అనుభవాన్ని గణించారు. వారి పర్‌ఫార్మెన్స్, వారి కాంట్రిబ్యూషన్‌తోబాటు గత అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీ విప్‌గా వారి రోల్ హర్షదాయకంగా ఉండింది. పార్టీని ప్రక్కకుపెట్టి ప్రతీ వ్యక్తితో, ప్రతీ సభ్యుడితో ఏ రకంగా వ్యవహరించారో తెలుస్తుంది. ఈ రోజు సమస్యఅనేది లేకుండా ఏ డిస్‌క్రెషన్ లేకుండా చాలా చక్కగా వారిని అందరూ అంగీకరించడం జరిగింది. వారు తాతను మించిన మనవడని అనిపించుకున్నారు. వారి తాతగారు జిల్లాలో గొప్ప పేరు ప్రతిష్టలు కలిగినవారు. వారు చాలా కాలంగా జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉండినారు. తోటిపల్లి హనుమంతురెడ్డిగారంటే వారిని గౌరవించనివారు అక్కడ లేరు. కొత్త జనరేషన్‌కి తప్ప వారంటే తెలియనివారు లేదు. ప్రతిఒక్కరూ వారంటే గౌరవించేవారు. ఆనాడు నీలం సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, విజయభాస్కరరెడ్డిగార్లకు వారు సన్నిహితుడుగా ఉండేవారు. నాకు సురేష్‌రెడ్డిగారిపై పూర్తి విశ్వాసం ఉంది. ఈ సభను ఎటువంటి రాగద్వేషాలు లేకుండా హుందాగా నడిపించగలరు. వారు బాగా చదువుకున్నవారు. రూల్స్, ప్రొసీడ్యూర్స్ మొత్తం అన్నీ

తెలిసినవారు. వారు తన గౌరవాన్ని పెంచుకునే దిశలో, న్యాయంగా సభను నిర్వహించడంలో తప్పకుండా సఫలీకృతులవుతారనే విశ్వాసం నాకు ఉంది. అందరూ ఇప్పుడే గమనించి ఉంటారు. ఇంకెవరికయినా పరిధిలు పెడితే బాగుండదేమోనని, మొట్టమొదట శ్రీనివాస్‌గారికి రెండు నిమిషాలని చెబితే గొడవ ఉండదని బ్రీఫ్‌గా మాట్లాడాలని ఇందాకే అన్నారు. మా జిల్లాతో అది మొదలవుతుందని వారలా అన్నారు. రేపు హౌజ్‌ని కంట్రోల్ లో పెట్టేవారిగా నాకు వారు ఇప్పుడు మాట్లాడడానికి ఇచ్చిన ఆదేశం మేరకే వారి గురించి తెలిసిపోయింది. తన వారినయినా, ప్రతిపక్షంవారినయినా, ఎవరినయినా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని, హౌజ్‌ని నడిపిస్తారనే విశ్వాసం ఉంది. తనకంటూ, పేరు,ప్రతిష్టలను సంపాదించుకుంటారనే విశ్వాసం నాకుంది. భగవంతుడు వారికి చక్కటి ఆయురారోగ్యాలు ఇచ్చి, సక్రమంగా మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చుకునే దిశలో వారు సభను నడిపిస్తారనే విశ్వాసంతో ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(కల్వకుర్తి): ముందుగా ఒక యువకుడిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో మీరు అధ్యక్షులుగా ఎన్నిక యిన సందర్భంగా భారతీయ జనతాపార్టీ తరఫున ఈ రాష్ట్రంలోని యువత తరఫున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈనాడు మీరు గ్రామీణప్రాంతాల సమస్యలుకానీ, పట్టణ ప్రాంతాల సమస్యలుకాని పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి. అదేవిధంగా, మీరు ఒక రైతు కుటుంబం నుండి వచ్చిన రాజకీయపార్టీ కార్యకర్తగా , ఈ రోజు రాష్ట్రంలో ఎదుర్కొంటున్న రైతు సమస్యలు, ఇతర సమస్యల పరిష్కార దిశలో మార్గం సూచించడం కోసం మీరు ప్రముఖ పాత్ర వహిస్తారని మేమంతా పూర్తిగా విశ్వసిస్తున్నాము. ఈ రోజు రైతు ఆత్మహత్యకు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా, తమ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ రైతాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆదుకునేవిధానాన్ని అసెంబ్లీ ద్వారా చూడడం జరుగుతుంది. రైతులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించడంకోసం మనందరం కలిసి తమ నేతృత్వంలో వారికొక మానసిక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కల్పించడం కోసం మనందరం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. శాసనసభ రాజకీయాలకు వేదికగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ఉండే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని భావిస్తున్నాను. నేను శాసనసభ్యుడిగా ఎన్నికయిన తరువాత మా మిత్రులందరూ నన్నుద్దేశించి మీరు సురేష్‌రెడ్డిగారిలాగా మాట్లాడాలనీ, వారు విద్యావంతులని, చాలా బాగా మాట్లాడతారని, రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిఅని ఆర్థికశాస్త్ర నిపుణులని చెప్పారు. కానీ ఆస్థాయిలో మేము లేము. ఈనాడు గౌరవ అధ్యక్షులుగా తమరు ఎన్నికయినందుకు ఆ పదవికే వన్నె తెస్తారని, రాష్ట్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశలో ముందుగా ఉంటారని అనుకుంటున్నాను. ప్రపంచంలో ఎప్పుడయినా పార్లమెంట్‌కి, మొనార్క్‌కి విభేదం వస్తే స్పీకర్ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడతారనీ రాజ్యాంగ నిపుణులు చెబుతూ ఉండేవారు. అదే విధంగా భవిష్యత్తులో ఏ సమస్య ఉన్నా, ప్రజల పక్షాన ఉంటారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని చెబుతున్నాను. స్పీకర్ ప్రజల స్పోక్స్‌పర్సన్‌గా ఉండాలి. మా రాజకీయ పార్టీలకు మేము స్పోక్స్‌పర్సన్ అయితే, తమరు శాసనసభ స్పీకర్‌గా ప్రజల తరఫున స్పోక్స్‌పర్సన్‌గా ఉండాలని మనవిచేస్తూ, స్పీకర్ ప్రజాస్వామ్యంలో ఒక ఉన్నత ఆదర్శానికి నాంది పలకాలని కోరుతున్నాను. తమకు మేమిచ్చే గౌరవం వ్యక్తిగత గౌరవం కాదు. రాజ్యాంగానికి మేము ఇచ్చే గౌరవం. మేమంతా తమ మాటకు గౌరవం ఇచ్చి, తమరు చెప్పేసూచనలకు, నియమాలకు లోబడి పనిచేస్తాము. ఈసభలో అనేకమంది యువకులు, కొత్తవాళ్లు ఉన్నారు. మొదటిసారి శాసనసభలోనే అడుగుపెట్టాము. కాబట్టి మాలాంటివారికి సరయిన దిశలో శిక్షణ ఇవ్వాలి. ఎందుకంటే మా మీద ఎంతో ఆశలు పెట్టుకొని ప్రజానీకం ఎంతో ప్రాధాన్యతతో భావిస్తున్న ఓటు హక్కును వినియోగించి మమ్ములను గెలిపించారు. ఎంతో ఎక్స్‌పెక్టేషన్‌తో ప్రజలు ఈ శాసనసభ ద్వారా ఎదురుచూస్తున్నారు.

కాబట్టిమాకు సరయిన దిశను నిర్దేశించాలని చెబుతున్నాను. 30 సంవత్సరాల వయస్సులోనే గెలిచి యువకులుగా ఉన్నప్పుడే శాసనసభకు వచ్చారు. అప్పటి అనుభవాలను జోడించి మాఅందరికి సరయిన శిక్షణను ఇవ్వాలనీ, ఈ రాష్ట్ర సమస్యలను పరిష్కరించడానికి శాసనసభను వేదికగా చేయాలని దాని కోసం మా సహాయ సహకారాలను అందిస్తామని

తెలుపుతున్నాను. మేము ఇద్దరమే శాసనసభ్యులం ఉన్నప్పటికీ రాజకీయ అంశాలలో కాకుండా ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలనే చర్చిస్తాము.

వెనక బెంచీల్లో కూర్చున్నాకూడా, దయచేసి తమరు మమ్ములను చూసి అన్ని రకాల సహాయసహకారాలను అందించాలనీ, ఈ ఐదు సంవత్సరాలు స్పీకర్ పదవికి గౌరవాన్ని తీసుకువచ్చే విధంగా ఉంటారని ఆశిస్తూ, భారతీయ జనతాపార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతూ, అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామనీ, తమ సూచనలు, నియమాలు తప్పకుండా పాటిస్తామని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.
మ.12.20

డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, మీరు ఈ 12వ శాసనసభకి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సభలో కాంగ్రెస్, తెలుగుదేశం, టి.ఆర్.ఎస్. ఎం.ఐ.ఎం., బి.జె.పి., సమాజ్‌వాది, బహుజన్ సమాజ్‌వాది, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం), జనతాపార్టీ, సి.పి.ఐ.(ఎమ్.ఎల్), కాంగ్రెస్ ఇండిపెండెంట్లు, తెలుగుదేశం పార్టీ ఇండిపెండెంట్లు మొతం 12 పార్టీలకు సంబంధించిన సభ్యులు ఉన్నారు. 12 సంవత్సరాలకు ఒక పర్యాయం వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకి ఆంధ్ర ప్రదేశ్‌లో పవిత్రత ఉంది. అదే విధంగా ఈ 12వ శాసనసభకి కూడా అంతే పవిత్రత ఉందని మనవి చేస్తున్నాను.

ఈ రోజు బాల కార్మిక నిర్మూలన దినోత్సవం. ఈ రోజు సభలో మాట్లాడిన చాలా మంది పెద్దలు మీరు పిన్న వయస్కులని అన్నారు. పిన్న వయస్సు వారైనా పెద్ద స్థానాన్ని ఆక్రమించారు. ఆ స్థానంలో మీరు నిర్వహించే బరువు, బాధ్యతలలో వన్నె తేవాలని ఆశిస్తున్నాను. మీకు నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల ):- అధ్యక్షా, ప్రధమంగా మీ వ్యక్తిత్వం గురించి, గుణగణాల గురించి సభానాయకుడు వెలిబుచ్చిన సదభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మొట్ట మొదటి సారిగా శాసనసభలో అడుగు పెట్టిన తరువాత, మధ్యలో నాతో పరిచయం కలిగిన తరువాత, మీ వ్యక్తిత్వాన్ని, విజ్ఞానానికి సంబంధించిన తృష్ణని , సమస్యలను అర్థం చేసుకొనే ప్రయత్నాన్ని, ఆ సందర్భంగా నాతో పరిచయం చేసుకొని మాట్లాడిన విధానం గుర్తు వస్తోంది. ఆనాడే అనుకొన్నాను, ఈ యువకుడు చాలా పెద్ద వాడు అవుతాడని, పరిపూర్ణత సాధించుకొంటాడని, తన రంగంలో నిష్ణాతుడౌతాడని ఆశించాను. ఈ రోజు, ఈ పదవి అలంకరించినందుకు సంతోషంతో అభినందిస్తున్నాను. చాలా మంది శాసనసభ్యులు, అధ్యక్షుల వారిని ఉద్దేశించి 'మీరు నిష్పక్ష పాతంగా అధికార పక్షం, ప్రతిపక్షం అనే విచక్షణ లేకుండా అందరిని సమాన దృష్టితో చూడాలని' ఉచిత సలహాలు ఇస్తూ ఉంటారు. నన్ను అడిగితే, స్పీకర్ పదవికి న్యాయం చేయడానికి, నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి, న్యాయం చేయాల్సింది స్పీకర్ గారు కాదు. సభలో పాల్గొంటున్న మేము. మా చర్చల సరళి, సమస్యలపై చర్చించే విధానం, సమస్యల పట్ల ఉండాల్సిన అవగాహన, సమస్యలను పరిష్కరించడానికి, పరస్పరం సహకరించుకొనే విధానం ఇవన్నీ చర్చల్లో కనబడుతూ, అసహనం, ద్వేషానికి తావివ్వకుండా, ఆవేశకావేశాలకు పోకుండా, సభా నిబంధనలను పాటిస్తూ, సభని పవిత్ర ప్రాంగణంగా గుర్తించి, చర్చలు చేసినప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలు మనందరిపైన పెట్టిన గురుతరమైన బాధ్యత చక్కగా నిర్వర్తించిన వారమౌతాము. చర్చలు, ఎంత ఎక్కువగా ఎంత బాగా జరిగితే, అంత పెద్దఎత్తున స్పీకర్‌గారు నిష్పక్షపాతంగా వ్యవహరించిన వారౌతారు. అప్పుడు స్పీకర్ గార్కి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఉంటుంది. స్పీకర్ యొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని, శాసనసభ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత శాసనసభ్యులపై ఉంది, ఉంటుందనేది చారిత్రక సత్యం. దురదృష్ట వశాత్తు, శాసనసభలో చర్చా విధానం, చర్చల ప్రమాణాలు పడిపోతున్నాయని, దిగజారిపోతున్నాయని ముక్కుపై వేలు వేసుకొనే పరిస్థితి ఉంది. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తరువాత, ప్రజలు అసహ్యించు కోవడాన్ని చూస్తూ, బాధపడుతున్న వారిలో నేనూ ఒకణ్ణి. దీనికి కారణం శాసనసభ కాదు. ఓట్లు వేసిన ప్రజలు కానేకాదు. ఈ రోజు ప్రజల్లో చైతన్యం బాగా

పెరిగింది. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటింది. ఓటర్లలో చైతన్యం, విచక్షణా జ్ఞానం పెరిగింది. మొదట్లో నాయకుణ్ణి చూసి ఓటు వేసేవారు. పార్టిల గుర్తు చూసి వేసేవారు. ఇప్పుడు పార్టీల కలయికను చూసి ఓటు వేస్తున్నారు. ఎవరి కలయిక మంచిది, ఎవరి కలయిక వల్ల మంచి జరుగుతుందన్న అంశాలను విశ్లేషించి ఓటు వేస్తున్నారు. అటువంటి మహా ప్రజలకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. దురదృష్ట వశాత్తు, కొంత మంది పార్టీలలో చొరబడి, టిక్కెట్టు సంపాదించి, శాసనసభలో తమ తమ కర్తవ్యాన్ని నిర్వహించే సందర్భంలో, వారు నేర్చుకోవాల్సిన విద్యని నేర్చుకోకపోవడం వల్ల, కొన్ని చర్చలు పట్టాలు తప్పిపోయి దిగజారిపోవడం జరుగుతోంది. నిలావనిందలు వేసుకోవడం వల్ల, సభ యొక్క ప్రశాంత వాతావరణం దెబ్బతినడం జరుగుతోంది. ఇటువంటి అనేక సందర్భాల్లో, అప్పుడప్పుడు వచ్చే అగౌరవానికి, కొంత మంది వ్యక్తులే తప్ప, ప్రజాస్వామ్యం కారణం కాదు. శాసనసభ అసలే కాదు. ప్రజలు ఏ మాత్రం కారని తెలియజేస్తున్నాను. ఈ పరిస్థితులను గమనించి, మీ నాయకత్వంలో శాసనసభ్యుల గౌరవం, శాసనసభ గౌరవం కాపాడుకోడానికి తగిన ప్రయత్నం చేయాలని, అందుకు సభ్యులందరూ సహకరించి, మీ ఔన్నత్యాన్ని కాపాడే విధంగా, చేయూతనందిస్తామన్న విధంగా మాట్లాడుతున్నాను.

ప్రజాస్వామ్య వ్యవస్థలో జుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటీవ్ అనే మూడు స్థంబాలు ఉన్నాయి. జుడీషియరీ బాగానే పనిచేస్తోంది. శాసనసభ కూడా కొన్ని తేడాలు, కొన్ని పొరపాట్లు, గ్రహపాట్లతో బాగానే పనిచేస్తోంది. ఎగ్జికూటీవ్ నిర్వహించాల్సిన బాధ్యతలు నిర్వర్తించకపోవడం వల్ల మన శాసన సభకి ఉండాల్సిన సావర్నిటి, ప్రత్యేకత, ప్రాధాన్యత, Independence of Legislatur కి విఘాతం కల్గుతోందని మనస్ఫూర్తిగా బాధతో మనవి చేస్తున్నాను. శాసనసభ లో పి.ఎ.సి., ఎస్టిమేట్స్ తదితర కమిటీలు, సభాసంఘాలు అందించిన నివేదికలు, అవి తయారుచేసిన తీర్మానాలను ఎగ్జిక్యూటీవ్ యింప్లిమెంట్ చేయాల్సి ఉన్నప్పటికి, యింప్లిమెంట్ చేయడం లేదు. వీరు యింప్లిమెంట్ చేయకపోవడం వల్ల, శాసన సభ్యులు, మంత్రులు ప్రజల ముందు చేతకాని వారిలా నిలబడాల్సి వస్తోంది. అందుచేత, తమరి నాయకత్వంలో, ఈ ఎగ్జిక్యూటీవ్‌లు, మన శాసనసభ చేసిన తీర్మానాలను, ఇచ్చిన రిపోర్టులను సక్రమంగా యింప్లిమెంట్ అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. ఎగ్జిక్యూటివ్ నిర్వహించాల్సినబాధ్యతల్లో చూపుతున్న బలహీనతలను ఎప్పటికప్పుడు హెచ్చరించి, నిలదీసి శాసనసభ యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడి, ఇంకా కాపాడకుండా ఉన్న ఈతి బాధలో ఉన్న పరిస్థితిని చక్కబెట్టి, సవరించే బాధ్యత యువకులైన మీ భుజస్కందాలపై ఉంది. ఎప్పుడూ మేము మీ వెనక ఉంటాము. అన్ని రాజకీయ పక్షాల వారం మిమ్మల్ని సంపూర్ణంగా బలపరుస్తాము. శాసనసభ ఔన్నత్యాన్ని కాపాడుకొందాము. మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, ఈ 12 వ శాసనసభకి తమరు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. నేను మీ జిల్లాకి ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు , జిల్లా పరిషత్ సమావేశాలప్పుడు, బయట కూడా పెద్దల పట్ల, సమస్యల పట్ల మీరు చూపినటువంటి శ్రద్ధాశక్తులు నాకు పూర్తిగా తెలుసు. అందుచేత, ఉన్నత మైన వ్యక్తిత్వం, సభ్యత సంస్కారం కలిగిన మిమ్మల్ని చూసిన పిమ్మట ఏమనగలను. సభా విలువలు, గౌరవం, ప్రాముఖ్యం, సాంప్రదాయలు మీ ఆధ్వర్యములో తప్పకుండా రక్షించబడతాయని ఆశిస్తున్నాను. ఆ విధంగా రక్షించడానికి మీకు ప్రత్యేక సహాయాన్ని ఇవ్వడానికి సిదవలసిన గౌరవ సభ్యులందరూ మీకు చేదోడు వాదోడుగా ఉంటారు. సభాధ్యక్ష బాధ్యతలలో మీరు తప్పకుండా జయప్రదం కావాలని, అవుతారని విశ్వసిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మ. 12.30

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూర్):- అధ్యక్షా, నేను, స్పీకరు గారు ఒకే జిల్లాకు చెందిన వారం . శ్రీనివాస్ గారికి రెండు నిమిషాలు సమయమే అన్నారు. నాకు అది వర్తింప చేయకండి. నాకు 5 నిముషాలు సమయం ఇవ్వండి. ఆ ఐదు నిముషాలలో నేను పూర్తి చేస్తాను.

అధ్యక్షా, ఈ శాసన సభకు గతంలో అనేక మంది మహామహులు సభాపతులుగా ఉండి, సభను సమర్థ వంతంగా నిర్వహించిన సందర్భాలు మనందరికీ తెలుసు. అయ్యదేవర కాళేశ్వర రావు గారు మొదలుకొని సుబ్బా రెడ్డి గారు, దశరథ రామ రెడ్డి గారు, దివి కొండయ్య చౌదరి గారు, కోన ప్రభాకర రావు గారు, తంగి సత్యనారాయణ రావు గారు , డి. శ్రీపాద రావు గారు, రామ చంద్రా రెడ్డి గారు, జి. నారాయణ రావు గారు , అలాగే నిన్నటి 11 వ శాసన సభకు చెందిన శ్రీమతి ప్రతిభా భారతి గారు స్పీకర్‌గా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. నేడు తమరికి వారి పరంపరను కాపాడే మహద్భాగ్యం కలిగింది. చిన్న వయసులో ఈ అవకాశం చిక్కడం ముదావహం అనే మాటను నేను మనవి చేస్తున్నాను.

నిన్నటి రోజు సాంబ శివ రాజు గారు ప్రోటెమ్ స్పీకరుగా బాధ్యతలను స్వీకరించారు. వారు బాధ్యతను స్వీకరించిన 24 గంటల తర్వాత తమరు స్పీకరుగా బాధ్యతను స్వీకరించడం జరిగింది. 80 సంవత్సరాల దరిదాపుగా ఉన్నటువంటి సీనియర్ నాయకులు వారు. 40 సంవత్సరాలు ఉన్న తమరికి ఈ బాధ్యతను అప్పగించడం అన్నది చూసినట్లైతే మనకు నాలుగు తరాల అంతరం కనపడుతుంది. ఆ విధంగా నాలుగు తరాల అంతరం ఉన్నటువంటి మీకు అవకాశం చిక్కడం చాలా సంతోషంగా ఉంది. ప్రధానంగా మనం ఒకే జిల్లాకు చెందిన వారం కావడంతో, నేను ఆనందంతో మురిసి పోతున్నాను. ఎందుకంటే పోయిన సారి తమరు ఒక మాట చెప్పారు. అప్పుడు నేను ఈ శాసన సభలో లేను. పది సంవత్సరాల తర్వాత నేను మళ్లీ ఈ శాసన సభలో అడుగు పెట్టే మహద్భాగ్యం కలిగింది. మీడియా ద్వారా నేను చూశాను. ఎవరెవరు ఏ విధంగా శాసన సభలో వారి సమర్థతను చూపారో, ప్రజా సమస్యలను ఏ విధంగా ప్రతిబింబింప చేస్తున్నారో నేను చూశాను. అప్పుడు తమరు ఒక మాట చెప్పారు. కొత్త సంవత్సరం నూతన సహస్రాబ్ది రాగానే ప్రతిభా భారతి గారిని తమరు అభినందిస్తూ, ఆమెను '' లేడీ ఆఫ్ ది మిలియనీమ్ '' అని అన్నారు. నేను ఈ రోజు '' నూతన సహస్రాబ్ది తొలి సభాపతి సురేష్ రెడ్డి '' అనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తమరికి ఇంత చక్కని అవకాశం కలిగినప్పుడు దీనిని తమరు సద్వినియోగం చేసుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదు.

ముఖ్య మంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు మీ గురించి చక్కగా చెప్పారు. మీరు సమర్థత కలిగిన వారు, చదువు, సంస్కారం ఉన్నవారు. అదే విధంగా నాల్గు పర్యాయాలు శాసన సభ్యులుగా గెలుపొంది, శాసన సభ గౌరవాన్ని ఇనుమడింప జేశారు. ప్రజా సమస్యలను ప్రతిబింబింప చేశారు. సభలో దానిని చక్కగా చెప్పారు. నేను దానిలోకి పోవలసిన అవసరం లేదు. కానీ అది ఎలా సంక్రమించింది తమరికి? తొందరగా అవగాహన చేసుకునే శక్తి తమకు ఉందనే మాట కూడా చెప్పారు. ఓపికగా, ఒద్దికగా , చక్కగా, నేర్పరితనంతో తమరు వ్యవహరిస్తారన్న మాటా చెప్పారు.

దానికి కారణం ఇప్పుడు పెద్దలు చెప్పినట్లు మీరు రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబం నుంచి మీరు వచ్చారు. చోటుపల్లి హనుమంత రెడ్డి గారు స్వాతంత్ర్య సమరయోధులు. తొలి జిల్లా పరిషత్ ఛైర్మన్. తెలంగాణా వైతాళికుడు. దానివల్లనే ఈ రోజు మీకు ఇది సంక్రమించింది. అదే విధంగా మీ నాన్నగారు సమితి అధ్యక్షులు. చక్కని పేరు ఉన్న వారు. మచ్చ లేని మనిషి . అదే విధంగా మీరు వారి అడుగుజాడలలో నడుస్తూ ఇంత ఎత్తుకు ఎదగడం నిజంగా పూర్వ జన్మ సుకృతం అనే మాటను మనవి చేస్తున్నాను. మీరు దీనిని చక్కగా కాపాడుకోవాలని కోరుతున్నాను.

ఈ శాసన సభలో 12 శాసన సభ పార్టీలు ఉన్నాయి. అనేక మంది యువకులు ఉన్నారు. అనేక మంది పెద్దలు ఉన్నారు. పెద్దలు, యువకుల కలయికగా, ఈ శాసన సభలో 12 పార్టీలు కలిగి ఉండటం బహుశా ఎప్పుడూ ఇంతవరకూ ఎవరూ చూడలేదు. ఈ రోజు ఈ శాసన సభలో 12 పార్టీలు ఉన్నాయి. కాబట్టి మీరు చక్కగా అందరికీ అవకాశాలు ఇచ్చి , సభను చక్కగా నడిపించాలని నేను కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను వేరే విషయాలలోకి పోను. ప్రధానంగా నేను

ఆనందించడానికి గల కారణం, నేను ఒకప్పుడు వారిని ప్రోత్సహించాను. నేను ప్రోత్సహించిన యువకుడు సురేష్ రెడ్డి. నేను నిజామాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షునిగా పని చేసే రోజులలో అప్పుడప్పుడే రాజకీయాలలోకి వస్తున్న సురేష్ రెడ్డి గారిని ' కమ్మరి పల్లి ' మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించాను. ఆ నాడు ఇంత ఎత్తుకు వారు ఎదుగుతారని ఎవరూ ఊహించలేదు. కాని నాకు తెలుసు. నేను ఊహించాను. తప్పనిసరిగా బాల్కొండ నియోజక వర్గ శాసన సభ్యుడు అవుతాడని ఊహించాను. అందుకే నేను వెంటనే మళ్లీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియమించాను. డా. చెన్నా రెడ్డి గారితో ఆ నాడు నేను చెప్పాను కూడా. ' సార్ , బాల్కొండ నియోజక వర్గానికి సమర్థుడు, యోగ్యుడు, బంగారు భవిష్యత్తు ఉన్న యువకుడు సురేష్ రెడ్డి, కాబట్టి తమరు దయ చేసి ఆలోచించండి ' అని చెప్పాను. నిజంగానే సురేష్ రెడ్డి తన సమర్థతతో ఎదిగారు. తర్వాత, వారికి అవకాశం రావడం , నాలుగు పర్యాయాలు అజేయంగా ఆ నియోజక వర్గం నుంచి ఎన్నిక కావడం జరిగింది. మేము అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవడం, గెలుపు ఓటములను చవి చూడటం జరిగింది. కాని సురేష్ రెడ్డి గారు అజేయుడు. వరుసగా నాలుగు పర్యాయాలూ గెలవడం జరిగింది. ప్రజల విశ్వాసాన్ని వారు చూరగొన్నారు. ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిల్చి, పని చేసిన సురేష్ రెడ్డి గారికి ఈ చక్కటి అవకాశం చిక్కింది. ఈ అవకాశాన్ని అన్ని రాజకీయ పార్టీలూ కలిసి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కల్పించారు. శాసన సభా చరిత్రలోనే నిజంగా ఇది మైలు రాయని, మహద్భాగ్యమని మనవి చేస్తున్నాను.

ఇక్కడ చక్కని వాతావరణంలో చక్కగా శాసన సభను నిర్వహించుకొనే సమయంలో వేరే విషయాలలోకి పోవలసిన అవసరం లేదు. కానీ ముఖ్య మంత్రి గారు, ప్రతిపక్ష నాయకుడు వారు ఇద్దరూ కూడా స్పోర్టివ్‌గా వ్యవహరించి సభను చక్కగా నడిపిస్తారనే మాట చెప్పారు. దీనికి తోడు మ్యాచ్ ఫిక్సింగ్ ఉంటాయన్న మాట సభలో వచ్చింది. కాని సురేష్ రెడ్డి గారు ఒక విద్యావంతుడు, వివేకవంతుడు, సంస్కార వంతుడు, చక్కని వ్యక్తిత్వం కలిగిన వారు అన్న మాట చెబుతూ మ్యాచ్ ఫిక్సింగ్ అనే మాట అనడం సరైనది కాదు. కాబట్టి మ్యాచ్ ఫిక్సింగ్‌కు అవకాశం లేదని అంటున్నాను. ఎందుకంటే ఇక్కడ మనం అందరం కూడా ఈ రోజు బాధ్యత కలిగిన వ్యక్తులం ఉన్నాము. అనుభవం ఉన్న వారం ఉన్నాము. నేను మనవి చేస్తున్నాను.
మ.12.40

ఏ పరిస్థితిల్లో కూడా సభా సాంప్రదాయలను ఉల్లంఘించం, ఇబ్బందులు కల్గించం, పోడియం దగ్గరకు రావడం, వెల్‌లో కూర్చోడం, సభను అగౌరవ పర్చే విధంగా వ్యహరించడం మా పార్టీ తరపున జరగదని నేను మనవిచేస్తున్నాను. మేము నిర్మాణాత్మకమైన సూచనలతో పాలక పక్షానికి మిత్ర పక్షంగా వ్యవహరిస్తాము. ప్రభుత్వం తీసుకొనేటువంటి అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని కూడా మేము బలపరుస్తూ సంపూర్ణమైన సహకారం అందిస్తామని మనవిచేస్తున్నాను. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో, అన్నిటికంటే ప్రధానంగా మా డిమాండ్ ప్రత్యేక తెలంగాణా విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని మనవిచేస్తున్నాను. అలాంటి పరిస్థితి ఏదైనా కూడా వస్తే మేము మా స్థానాల నుంచి కదలకుండా సహకరించివలసిందిగా అడుగుతామే తప్ప మేము సభా నిబంధనలు ఉల్లంఘించమని మనవిచేస్తున్నాను. రాజకీయంగా విలువలు అంతరించిపోతున్న తరుణంలో చక్కని గుణగణాలు కలిగిన మీరు వయస్సుకు మించిన ఓపికతో వ్యవహరిస్తారని, సభను సమర్దవంతంగా నిర్వహిస్తారని మనవిచేస్తున్నాను. 1952లో సమాజంలో రాజకీయ నాయకుడు అంటే దేముడుతో పోల్చేవారు. దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించి పెట్టారు, ప్రజల కొరకే పుట్టారు, దేశ భక్తులు అని అందరు కూడా ముద్రవేసుకున్నారు. ఈ రోజు మనందరం ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం వుంది. ప్రజలు రాజకీయ నాయకులు అంటే చాలా చులకనగా చూస్తున్నారు. రాజకీయ నాయకుడు అంటే రేపటి ఎన్నికల కొరకు తపిస్తాడు అనేటువంటి మాట వుంది. కాని రాజకీయ నాయకుడు అంటే రేపటి ఎన్నికల గురించి తపించే వాడు కాదు, రాజకీయ నాయకుడు అంటే రేపటి తరం కోసం పరితపిస్తాడు అనే మాట మనం రుజువు చేయవలసియున్నది. దేశానికి స్వాతంత్ర్యం కోసం ఏ విధంగా పోరాడామో అదే విధంగా స్వాతంత్ర్యం ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తే కాని మన ప్రజాస్వామ్యం బ్రతికిఉండదు. తమరు ఉన్నతమైన విలువలను పాటిస్తూ మమ్ములందరిని సక్రమంగా



ہزاروں سال نرگس اپنی بے نوری پہ روتی ہے          بڑی مشکل سے ہوتا ہے چمن میں دیدہ ور پیدا

నడిపించవలసిందిగా నేను కోరుకుంటూ మిమ్ములను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. నా కంటే చాలా చిన్న వయస్సు కాబట్టి మిమ్ములను హృదయ పూర్వకంగా ఆశ్వీరదిస్తూ, సంపూర్ణమైన సహకారాన్ని అందిస్తామని మనవిచేస్తున్నాను.

అది తమరికి వర్తిస్తుంది, ముఖ్యమంత్రిగారికి కూడా వర్తిస్తుంది అనే మాట మనవిచేస్తూ, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమ్మిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను. ముఖ్యంగా తమరు వయస్సులో స్పీకర్ల అందరికంటే తక్కువ వయస్సుగల స్పీకర్ అని అందరు కూడా చెబుతున్నారు. తమరు ఎక్కువ పనిచేస్తారనే భావంతో ముఖ్యమంత్రిగారు ఈ పదవి తమకు ఇచ్చి వుండవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో యువకులే ముందుండి పరిశ్రమలను, వ్యవసాయాన్ని నడుపుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌ని సరైన పద్ధతుల్లో , సక్రమమైన మార్గంలో నడిపించాలని ఉద్దేశ్యంతో అన్ని రాజకీయాపార్టీలతో సంప్రదించి ఏకగ్రీవంగా తమరిని ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గారికి, సభ్యులందరిని కూడా అభినందిస్తున్నాను. ఈ దేశంలో మంచి పేర్లున్న స్పీకర్లు అయిన విఠల్‌భాయి పటేల్, మౌలాంకర్‌లలాగా, లోకసభ, రాజ్యసభ, ఇతర శాసన సభలలో ఇవ్వని రూలింగ్స్ ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఇవ్వబడ్డవి అనే విధంగా సత్‌సాంప్రదాయాలతో మన రాష్ట్రాన్ని ఈ దేశానికే ఆదర్శప్రాయంగా తీసుకొని రావాలని తమరికి మనవిచేస్తున్నాను. బాల్కొండ నియోజకవర్గాన్ని ప్రభుత్వం శ్రద్ధతో చూసుకుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మీ నియోజకవర్గానికి ప్రక్కనే 12,13 గ్రామాలు ఉన్నాయి. మిమ్ములను ఏ హోప్ పెట్టుకొని ప్రజలు ఎన్నుకున్నారో, ఆ విధంగా ప్రజలు నన్ను ఎన్నిక చేశారు. నన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నిక చేయలేదు. ఈ గ్రామాలను తమరు రిప్రజంట్ చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. నేను చిన్నప్పుడు స్కూలుకు పోయేటప్పుడు మీ తాత హనుమంతరెడ్డిగారు చౌటుపల్లికి బస్సు తీసుకుని వచ్చారని చెబుతూవుండే వారు. నా మెట్‌పల్లి నియోజకవర్గంలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. ఇది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మీ బాల్కొండ నియోజకవర్గం ఏవిధంగా అయితే అభివృద్ధి చెందుతుందో అదేవిధంగా మెట్‌పల్లి నియోజకవర్గం కూడా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. స్పీకర్ ఎన్నిక సాంప్రదాయం మీద చర్చ జరిగింది. రూల్సు అన్ని చూశాను. With regard to filing of nominations, the rule says that it should be filed before the Secretary...wherever he is, that is his place of sitting. So, there was no such violation of the rule. In the statute also it has been very clearly stated that it should be filed before the Secretary. Secondly, సాంప్రదాయం మీద మాట్లాడినారు. ఇంగ్లాండ్ దేశంలో సాంప్రదాయం ఉన్నది. పొలిటికల్‌గా ఎదగడానికి అవకాశం ఉండదు. మీకు పార్టీ కార్యకర్తలను సమకూర్చే అవకాశం ఉండదు. భవిష్యత్తులో స్పీకర్ పోటీ చేసే నియోజకవర్గంలో పోటీ పెట్టవద్దని కోరుతున్నాను. అట్లా అయితే నిస్పక్షపాతంగా వ్యవహరించే అవకాశం వుంటుంది, లేకపోతే నిస్పక్షపాతంగా పని చేసే అవకాశం వుండదు. విజిలెన్సు కమీషనర్ విఠల్‌గారి రిపోర్టును హౌస్‌లో పెట్టారు. He told that I am not a favourate of the ruling party. విఠల్‌గారు నిష్పాక్షికంగా వ్యవహరించినందువల్ల తరువాత విఠల్‌గారికి ఏ పదవి దొరకలేదు. పోటి పెట్టనట్లైతే స్పీకర్‌గా నిస్పక్షపాతంగా, సమర్థవంతంగా డెఫనెట్‌గా పనిచేసేందుకు అవకాశం వుంటుంది. తమరు ఇంపార్షియల్‌గా పనిచేయరని నేను చెప్పడం లేదు. నేను కొత్తగా వచ్చాను. సాంప్రదాయం గురించి చర్చిండానికి రూలింగ్ పార్టీ తరపున, లీడర్ ఆఫ్ ది అపోజిషన్, మనందరం కలసి మట్లాడుకుని ఒకసారి స్పీకర్‌గా ఎన్నికైన వారిపై తరువాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటి పెట్టమన్న భావం తీసుకొని వచ్చినట్లయితే బాగుంటుంది. ఇంతకు ముందు చర్చ చేసినట్లు ఉన్నారు. కాని అది జరగలే దు. Therefore, through you, I would like to appeal to this august House that let there be a convention and let there be an undertaking given to this House that in future no political party would field a candidate in the Speaker's Assembly segment. Sir, where is that nitingale that we used to see here earlier ? Now, she is not been seen in this House, she is not been seen in this House for the reason that she was busy with her duties as Speaker , hence was unable to concentrate on her constituency. Therefore, through you, I very humbly would like to appeal to all the political parties, let there be an assurance, but not a law that henceforth we should not field a candidate from the constituency of Hon'ble the Speaker.

ఇంగ్లాండులో కూడా ఇటువంటి వున్నది. రామకృష్ణగారు మాట్లాడుతూ స్టాట్యుటరీ చేద్దామంటున్నారు. స్టాట్యుటరీ చేసే అవసరం లేదు.

I once again would like to congratulate and compliment the Leader of the House, the Leader of the Opposition and Members of all Political Parties for electing the most efficient, educated, unbiased and impartial Member as the Speaker of this august House.

MR. SPEAKER : I would like to appeal to the Hon'ble Members to be brief in their addresses in response to Governor's Address. Now, I will ask Sri Gade Venktata Reddy Garu to show the way as to how one should be brief in his remarks.

మ.12.50

శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల): సురేష్‌రెడ్డిగారు నాకు మంచి మిత్రులు, యువకుడు. He is sportive not only in sports but also in real life. That is the greatest qualification of Suresh Reddy garu. I really appreciate him and congratulate him wholeheartedly to acquire great success in his new post 1967లో శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు ఆనాడు బి.వి. సుబ్బారెడ్డిగారు స్పీకర్‌గా ఉండేవారు. వాసుదేవ నాయక్‌గారు డెప్యూటి స్పీకర్‌గా ఉండేవారు. I had the opportunity to be a Member of that House. Then the Telanagana movement was at its peak. 5 సంవత్సరాలు అంత ఉద్రిక్త వాతావరణం ఉన్నప్పటికీ కూడా పోడియం వద్దకు వెళ్లటం, వెల్‌లోకి వెళ్లటం, ధర్నా కార్యక్రమాలకు దిగటంవంటి కార్యక్రమాలు ఆనాడు లేవు. అప్పుడు రాజారామ్‌గారు ఉండేవారు. ఒకసారి స్పీకర్‌గారి చొక్కా పట్టుకోవాలని ప్రయత్నం చేశారు. ఆ సంఘటనను పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించారు. రాజేశ్వరరావుగారు, సాంబశివరాజుగారు, వెంకటరావుగారు ఆనాడు ఉన్నారు. ఈ సంఘటనలన్నీ ఎందుకు జరుగుతున్నాయి? రాజేశ్వరరావుగారు చెప్పినట్లు స్పీకర్‌యొక్క సక్సెస్, ఫెయిల్యూర్‌లు సభ్యులయొక్క సహకారం, ప్రవర్తనల మీద ఆధారపడి ఉంటుంది. మనకు చక్కటి రూల్స్ ఉన్నాయి. ఈ రూల్స్‌ను తప్పకుండా పాటించవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా పాటించినట్లయితే ఏవిధమైన ట్రబుల్ రాదు. ట్రబుల్ వచ్చేది ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ వద్దే. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చినవారు క్వశ్చన్ అవర్‌ను స్టాప్‌చేసి వెల్‌లోకి, పోడియంవద్దకు వస్తారు. ఇటువంటి కార్యక్రమాలు అవతల ప్రతిపక్షంలో ఉన్నవారు గతంలో చేశారు. వారు అవి అనుసరించకుండా తప్పకుండా కోఆపరేట్‌చేసి హౌస్‌ను నడుపుతారని, ప్రజా సమస్యలను పరిష్కరించటానికి కృషిచేయాలని మనవిచేస్తున్నాను. గతంలో ప్రతిపక్ష నాయకుడైనా, ముఖ్యమంత్రైనా మాట్లాడటానికి టైమ్ ఫిక్స్ చేసేవారు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఉంటే అన్ని పక్షాలకు అవకాశం దొరుకుతుంది. సభ్యులు కూడా గంటల తరబడి మాట్లాడకుండా టైమ్‌కు కన్‌ఫైన్ అయితే అందరికీ మాట్లాడటానికి అవకాశం దొరుకుతుంది. గతంలో ఒకటిన్నర కాగానే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నా బెల్ కొట్టి టైమ్‌కు క్లోజ్ చేసేవారు. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని 3, 4 గంటల వరకు హౌస్‌ను ఎక్స్‌టెండ్ చేయకుండా టైమ్‌కు హౌస్‌ను ఎడ్‌జర్న్ చేయాలి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శాసనసభా సమావేశాలు ఎక్కువ కాలం జరగాలని చెప్పాము. ప్రభుత్వం 30, 40, 50 రోజులని కాకుండా తప్పకుండా ఎక్కువ టైమ్ ఇచ్చి సమస్యలు చర్చించటానికి, పరిష్కరించటానికి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. అశోకగజపతిరాజుగారు సభలో లేరు. వారు అధికారంలో ఉన్నప్పుడు తమకు సంఖ్యాబలం ఎక్కువ ఉంది కాబట్టి ఎక్కువ సమయం తమకు కేటాయించాలని అంటూండేవారు. కాని దానితో మేము ఏకీభవించేవారము కాము. ప్రభుత్వంచేసే తప్పొప్పులను లేవనెత్తటానికి ప్రతిపక్షంలో ఉన్నవారికి ఎక్కువ అవకాశం ఇవ్వాలనే వాదన మాది. సమస్యనుబట్టి, ఆవశ్యకతనుబట్టి సమస్య పరిష్కారానికి అవసరమైన సమయాన్ని ఎలాట్‌చేస్తే బాగుంటుంది. గతంలో అయ్యదేవర కాళేశ్వరరావు, బి.వి. సుబ్బారెడ్డి, రంగారెడ్డి, యనమల రామకృష్ణులు స్పీకర్‌లుగా చేశారు. అన్ని రాజకీయపార్టీల సహకారంతో మీరు స్పీకర్ అయ్యారు. స్పీకర్ పదవి పార్టీపరంగా ఉండకూడదు. మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు స్పీకర్‌గా పనిచేసిన అయ్యదేవర కాళేశ్వరరావు, బి.వి. సుబ్బారెడ్డి మొదలైనవారు తమ

పార్టీకి రాజీనామా చేశారు. రంగారెడ్డిగారు రాజీనామా చేయలేదు. It is left to the discretion of the Speaker to resign to the Party and set an example that Speaker is above Parties.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, 12వ శాసనసభలో అన్ని రాజకీయపక్షాలు, అందరు సభ్యులు, అన్ని వర్గాల ఆమోదం మేరకు ఏకగ్రీవంగా సభాపతిగా సురేష్‌రెడ్డిగారు ఎన్నికైనందుకు ఒక యువకుడిగా గర్వపడుతు తెలుగుదేశం పార్టీ తరపున, వ్యక్తిగతంగా నా తరపున ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియచేస్తున్నాను. గతంలో రెండు పర్యాయాలు మీతో శాసనసభ్యునిగా ఈ సభలో పనిచేయటం జరిగింది. గతంలో మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, మీరు కొన్ని విషయాలపై మాట్లాడేప్పుడు అధికారపక్షంలో ఉన్నటువంటి అప్పటి మా ముఖ్యమంత్రిగారుగాని, మంత్రులుగాని, సభ్యులముగాని సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు కాబట్టి అందరం శ్రద్ధతో వినాలని, అందులో కొన్ని వాస్తవ విషయాలు మా దృష్టికి వస్తాయనే ఆలోచనతో మేమందరం ఉండే వారమనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కొందరు సభ్యులు సభలో మాట్లాడేప్పుడు అప్పటికప్పుడు తమకు తెలిసిన విషయాలను మాట్లాడటం మనం చూస్తున్నాము. కాని మీరు ఆవిధంగా కాకుండా ఫలానా సబ్జక్ట్‌పైన మాట్లాడేప్పుడు ముందుగా ప్రిపేరై, అన్ని విషయాలను తెలుసుకుని సభలో మాట్లాడే తీరు మమ్మల్ని ఎంతో ఆకర్షించింది. మీపై కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు ఉన్నాయి. గత 11వ శాసనసభలో కొన్ని సంఘటనలు జరిగాయి. ఆనాడు క్రొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు చాలా బాధపడ్డారు. శాసనసభ అంటే ఈవిధంగా ఉంటుందా అని అనుకున్నారు. ఈ సభలోకి మనం ఎన్నో ఆశయాలతో, లక్ష్యాలతో వస్తే ఈ సభ ఈరకంగా ఉందేమిటని చాలామంది క్రొత్త శాసనసభ్యులు బాధపడిన విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, మరలా అటువంటి పరిస్థితులు పునరావృతం కాకూడదు. ఎందుకంటే 12వ శాసనసభలో కూడా చాలామంది క్రొత్తవారు ఎన్నికయ్యారు. ఎన్నో ఆశలతో ప్రజలు తమను శాసనసభ్యునిగా ఎన్నుకున్నారని, తమతమ నియోజకవర్గాలలో ఉన్న సమస్యలు సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలనే ఒక తపనతో చాలామంది క్రొత్త సభ్యులు వచ్చారు. అటువంటివి పునరావృతం కాకుండా అందరిని పరిగణనలోకి తీసుకుని చూడాలి. శాసనసభ ఏర్పడిన తరువాత అతి చిన్న వయసులో స్పీకర్ అయ్యే అవకాశం మీకు వచ్చింది. మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 12వ శాసనసభను ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశంలో, ఇతర దేశాలలో ఆదర్శంగా తీసుకునేవిధంగా మీరు ఈ సభను నడిపించాలని ఈ సం దర్భంగా కోరుతున్నాను. మీద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మరొక్క విషయాన్ని తెలియచేస్తున్నాను. మేము అధికారంలో ఉన్నప్పుడు, మా ముఖ్యమంత్రిగారు అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పారు. ఎన్నికల వరకు రాజకీయం మాట్లాడదామని, ఎన్నికల తరువాత అందరం కలసి ఈ రాష్ట్రాన్ని, రైతాంగాన్ని, పేదవారిని అన్ని రంగాలలో ముందుకుతీసుకువెళదామంటూ ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పి మేము గత 9 సంవత్సరాలు పరిపాలించాము. ప్రతిపక్షంలో ఉన్న మేము అన్ని విషయాలపై మంచి సలహాలు, సూచనలు ఇస్తాము. ఈ రాష్ట్రాన్ని ముందుకునడపటానికి, సమస్యలను పరిష్కరించటానికి మనందరం కలసికట్టుగా కృషిచేద్దామని తెలుగుదేశం పార్టీ తరపున తెలియచేస్తున్నాను. యువకులైన మీరు ఉన్నత స్థానాన్ని చేరారు. తమరు మా వంటి యువకులకు మంచి నిర్దేశాలను, దశను, దిశను ఇచ్చి ప్రజలయొక్క సమస్యలను ప్రతిబింబించేవిధంగా ఈ సభను నడిపించాలని, ఆవిధంగా నడిపిస్తారనే పూర్తి విశ్వాసంతో తమరికి మరొక్కసారి ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

మ. 1.00

శ్రీ పి. జనార్థన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, మీరు శాసన సభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. మీరు గతంలో 1989లో శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత మరల 1994లో కూడాశాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. 1994ఎలక్షన్లలో మనం 26 మందిమి ఎలెక్ట్ కాబడి ప్రతిపక్ష పార్టీగా రికగ్నిషన్ లేకపోయినా ఉన్న కొద్దిమందిలో మీరు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా ఎంతో బాగా పని చేసిన సంగతి నేను మరిచిపోలేనిది. మీరు ఆ రోజుల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మేము అక్కడికి వెళ్లినప్పుడు మీరు మీ నియోజకవర్గానికి రాకున్నా అక్కడి ప్రజలు మీపైన చూపించిన

ప్రేమాభిమానాలు మేము ఎప్పటికీ మరచిపోలేనివి. గత 10 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన సంగతి నేను చెప్పటం కాదు, పాలక ప్రతిపక్షాలు ఎంతో చక్కగా చెప్పటం జరిగింది. మీరు ఇప్పుడు స్పీకర్ అయినప్పటికీ ఇంతకుముందు శాసనసభ్యులుగా వున్నప్పుడు మీరు మంచి క్రికెట్ ప్లేయర్. మీరు మంచిగా బ్యాటింగ్, బౌలింగ్ చేస్తారని అందరికీ తెలిసినదే. అయితే నేను సి.ఎల్.పి. లీడర్‌గా ఉన్నప్పుడు గమనించిందేమంటే మీరు ఒక్క క్యాచ్ కూడా వదలకుండా చాలా బాగా ఫీల్డింగ్ చేస్తారన్న విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతకుముందు స్పీకర్‌గా ఉన్న రామకృష్ణుడుగారు క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌గురించి చెప్పటం జరిగింది. ఆరోజుల్లో ఎన్.టి.ఆర్.గారు ముఖ్యమంత్రి పదవినుంచి దిగిపోయినప్పుడు ఆయనకు మెజారిటీ ఉందా, చంద్రబాబునాయుడుకు మెజారిటీ ఉందా అనే విషయం నిర్ణయించటానికి గవర్నర్‌గారు సెప్టెంబర్ 1, 1995లో అసెంబ్లీసమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. సాధారణంగా అసెంబ్లీ సమావేశాలలో మంత్రి గాని, ముఖ్యమంత్రి కాని రాజినామా పెట్టినప్పుడు ఆ మంత్రి గానీ, ముఖ్యమంత్రి కానీ ఎందుకు రాజినామా పెట్టారో వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలన్న సంగతి మీకు తెలిసిన విషయమే. గతంలో బషీరుద్దీన్ బాబూఖాన్‌గారు మంత్రిపదవికి రాజినామాచేసి శాసనసభకు రాకుండా ఎక్కడకో వెళ్లిపోయిన సందర్భంలో ఇక్కడ సభలో ప్రతిపక్షాలవారు ప్రొసీడింగ్స్ నడవకుండా చేస్తే చంద్రబాబునాయుడుగారు అరగంటలో బాబూఖాన్‌గారిని పిలిపించి వారిచేత సమాధానం ఇప్పిస్తామని ఎస్యూరెన్స్ ఇవ్వటం జరిగింది. ఆ తరువాత బషీరుద్దీన్ బాబూ ఖాన్ గారు అసెంబ్లీకి వచ్చి మాట్లాడడం జరిగింది. కాని ఆ రోజు ఎన్.టి. రామారావుగారు అసెంబ్లీకి వచ్చి తనను ముఖ్యమంత్రి పదవి నుండి ఎందుకు దించివేశారో చెప్పటానికి అవకాశం ఇవ్వమని, తాను ఎందుకు రాజినామా చేశానన్న విషయాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని అప్పుడు స్పీకర్‌గా వున్న వారిని అడిగితే అప్పటి స్పీకర్‌గారు ముఖ్యమంత్రిగారి వైపే చూస్తారుగాని మావైపు చూడనే చూడరు. చివరికి దీనిపై ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకున్నప్పుడు మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ తరపున ఎన్.టి.ఆర్.గారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరటం జరిగింది. అయితే అప్పుడు దురదృష్టవశాత్తు సోదర సి.పి.ఐ., సి.పి.ఐ (ఎం), బి.జె.పి. శాసనసభ్యులు మిత్రపక్షాలుగా ఉన్నప్పటికీ ఆయనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వవద్దని చెప్పారు. ఎన్.టి.ఆర్.గారు తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వనందుకు ఆవేదన చెంది కంటతడి పెట్టుకుంటూతన చేతిలోని కాగితాలను చించి వేసి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఆయన మనస్తాపం చెంది ఆరోజే మానసికంగా చనిపోయారు. కాని ఆయన చనిపోయిన తరువాత ఇక్కడ కండొలెన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినప్పుడు ఆయనను పొగడనివారు లేరు. పార్టీ వ్యవస్థాపకుడుగా ఆయన లేనిదే మేము లేమని చెప్పారు. ఆరోజు మ్యాచ్ ఫిక్సింగ్ ఛార్జ్ పెట్టకముందు కొద్దిగా ఆలోచించి ఆయనకు సమయం ఇచ్చి ఉంటే బాగుండేది.

మీరు స్పీకర్‌గా ఎన్నికైనం దుకు నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇలాంటి విషయాలలో మీరు చాలా జాగ్రత్తగా ఉండే వ్యక్తులు. మీకు బాగా అనుభవం ఉంది. ఇకముందు ఇటువంటివి జరగకుండా మీరు జాగ్రత్త వహిస్తారని అనుకుంటూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్): అధ్యక్షా, 12వ శాసనసభకు వరుసగా నాలుగుసార్లు ఎన్నికై తెలంగాణా ప్రాంతంనుండి చిన్న వయసులోనే మీరు శాసనసభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ తరపున అభినందనలు తెలియచేస్తున్నాను. మిమ్మల్ని గతంలో చాలాసార్లు చూసినా, కలసినా గత అసెంబ్లీలో చర్చల సందర్భంగా శాసనసభ సమావేశాలను టి.వి.లో లైవ్ టెలికాస్ట్ చేసినప్పుడు మీరు ఏ సబ్జెక్ట్‌పై మాట్లాడినా ఎంతో ఆసక్తిదాయకంగా ఉండేది. నిజానికి మీ హుందాతనమే స్పీకర్‌గా ఎన్నికైన మీకు, మీరు కూర్చున్న ఆ కుర్చీకి కూడా అందం తెచ్చిందని భావిస్తున్నాను.

మ 1.10

ఈ సభలో దాదాపు సగం మంది సభ్యులు కొత్తగా ఎన్నికైన వాళ్లున్నారు. సభలో మాలాంటి కొత్త వాళ్లందరికీ కూడా సమాన అవకాశాలు కల్పించాలని, సమావేశాలను మీకున్న చాకచక్యంతో సమర్థవంతంగా నిర్వహించి మంచి స్పీకర్‌గా పేరు తెచ్చు

కోవాలని కోరుకుంటూ ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, స్పీకర్‌గా ఎన్నికైన మిమ్ముల‌ను మరొక సారి అభినందింస్తూ ముగిస్తున్నాను.

SRI D. SRIDHAR BABU(Mantheni): Sir, it is a great honour to congratulate you on the occasion of your unanimous election as Hon'ble Speaker of this Legislative Assembly. This is a great privilege to address on this occasion, basically because this chair was also occupied by my father Late Sri D. Sripada Rao.

At the outset, I would like to congratulate our Leader of the House, Dr. Y.S. Rajasekhara Reddy, who proposed a young leader and also I would like to thank the Leader of the Opposition and other leaders of other political parties, who have proposed your name. On behalf of our young M.L.A., brigade we thank all the leaders who have chosen you and hope that definitely you will use this opportunity and prove yourself as a Speaker of a new millennium.

I had a great privilege of working and associating myself with you. In the year 1999 you acted as Whip of Congress Legislature Party and as a young M.L.A. I used to request you for a chance to address in this Assembly and every time I used to get an opportunity because your goodself was magnanimous enough to provide me an opportunity atleast during passing of Government Bills.

Secondly, I associated myself with your goodself during the study tour to six nations. In that tour, you as a team leader was so enthusiastic and provided all the leadership required during the visit to six nations. As a District Congress President when you have been appointed as a Coordinator from P.C.C., you have given all the morale and support to us, which has proven good to our party too. On these occasions, I had a great opportunity to work with your goodself. On behalf of all young M.L.As., we have total confidence in you. The Leader of the House, while proposing your name said that you are a good cricket player. I feel that definitely you will be a good umpire and I hope that no third umpire will never be required. Thank you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చర్ల): అధ్యక్షా, ఈరోజు నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ పన్నెండవ శాసనసభలో ఒక చక్కని, విద్యావంతులైన మిమ్ముల‌ను శాసనసభ సభాపతిగా అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పెద్దలు రోశయ్య గారు మా నాయకుని వద్దకు వచ్చి ఈవిధంగా అనుకుంటున్నామని తెలియజేయగానే నిజంగా మేము చాలా సంతోషపడ్డాం . మీలాంటి వ్యక్తి శాసనసభ సభాపతి కావడం వల్ల ఈ సభ యొక్క హుందాతనం పెరుగుతుందని, దీంట్లో ఎటువంటి అనుమానం లేదని మేము భావిస్తున్నాం . గత పది సంవత్సరాలుగా , రెండు టెర్మ్‌ల నుంచి ఇదే సభలో మంత్రిగా ఉండే అవకాశం నాకు వచ్చింది. అప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉన్నారు. మీరు ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడినా దాని మీద పరిపూర్ణమైన అవగాహనతో మాట్లాడేవారు. మీరు మాట్లాడుతున్న ప్రతి సందర్భంలో కూడా మేము వాటిని తప్పనిసరిగా నోట్ చేసుకునేవాళ్లం . చాలా మంది సభ్యులు చాలా రకాలుగా మాట్లాడేవారు . అప్పుడు మేము వాళ్ల వైపు చూసేవాళ్లం తప్ప ఏమీ చేసే పరిస్థితి ఉండేది కాదు, ఎందుకంటే వాళ్లు మాట్లాడిన దాంట్లో ఏవిధమైన సబ్‌స్టాన్స్ ఉండేది కాదు. కాని మీరు ఏవిషయం మీద మాట్లాడినా చాలా లోతుగా ఆలోచన చేసి మాట్లాడేవారు. ఆ సందర్భంలో మీరు మాకు చురకలంటించినా, ఎవ్వరినీ నొప్పించకుండా చాలా చక్కగా ప్రొసీడింగ్స్‌లో పాలుపంచుకున్నారు. అలాంటి అనుభవం మీకుంది. రెండు టెర్మ్‌లు మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నారు. ఎప్పుడైనా హౌస్‌లో ప్రతిపక్షమెప్పుడూ స్పీకర్ వైపే చూస్తుంటుంది, మాకు న్యాయం చేయాలని, సరైన అవకాశాలు ఇవ్వాలని కోరుతుంటారు. ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించడానికి తగిన అవకాశాలివ్వాలని మీవైపు చూస్తుంటాం . ఈరోజు ఇక్కడ జరుగుతున్న ప్రతి సందర్భాన్ని యావత్ ప్రజానీకం గమనిస్తుంటారు. మనల్నందరినీ ఆదర్శంగా తీసుకుంటారు. స్థానిక సంస్థల సమావేశాలలో గాని, మిగతా సమావేశాలలో గాని వాళ్లందరూ ఈ సభను, ఇక్కడున్న మనల్ని ఎగ్జాంపుల్‌గా తీసుకుంటారు. ఇక్కడ మీరు స్పీకర్‌గా నిర్వర్తించిన బాధ్యతలు, సభ్యులుగా మేము ప్రవర్తించిన తీరు ఖచ్చితంగా వాళ్ల మీద అధిక ప్రభావాన్ని చూపిస్తుంది. కాబట్టి అందరికీ ఆదర్శంగా ఉండేలా వ్యవహరించాలని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు పెద్దలు సిహెచ్. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు మీకు చాలా ఇబ్బందులుంటాయి. మిమ్ములను అందరూ పొగడుతుంటారు, కాని ప్రతి ఒక్కరిని సాటిస్ఫై చేయడం మీకు సాధ్యం కాదు. మంచి పేరు తెచ్చుకోవాలని మీరు ప్రయత్నిస్తుంటారు, అందుకు మా వైపు నుంచి అన్ని విధాలుగా సహకరిస్తాం . మాకున్న అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియన్స్‌తో ఎక్కడైనా ఏవైనా లోటుపాట్లుంటే వాటిని ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాం . ఆరోజుల్లో మన శాసన కర్తలు, రాజ్యాంగ నిర్మాతలు శాసనసభకు చాలా ముఖ్యమైన స్థానాన్ని, ప్రాధాన్యాన్ని ఇచ్చారు. మొత్తం అడ్మినిస్ట్రేషన్ అంతా కూడా ఈ శాసనసభకు జవాబుదారీగా ఉండాలన్నది వాళ్ల ఉద్దేశ్యం . కాని కాలక్రమేణా – అధికార పక్షం వారు అడ్మినిస్ట్రేషన్ చేస్తారు, వాళ్లు అడ్మినిస్ట్రేషన్ చేస్తారు కాబట్టి విమర్శించడమే ప్రతిపక్షం యొక్క ప్రధాన కర్తవ్యమనుకుంటూ అదే పాత్రను పోషిస్తూ, దాన్నే సాంప్రదాయంగా పాటించుకుంటూ వెళ్లడం జరుగుతోంది. కాని ఈ శాసన సభకు అధికార యంత్రాంగమంతా జవాబుదారీగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను. Even you have to review - శాసనసభ కమిటీలు ఏవిధంగా ఉన్నాయి, నిజానికి అవి ప్రాపర్‌గా ఫంక్షన్ చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని మీరొకసారి రెవ్యూ చేయాలి. ఏ ఉద్దేశ్యంతో వాటిని ఏర్పాటు చేసుకున్నామో ఆ ఉద్దేశ్యాన్ని నెరవేరస్తున్నాయా లేదా అనే విషయంపై తగు రెవ్యూ చేయాలని కోరుతున్నాను. ఏదేమైనా సరే, ఈ శాసనసభకు యావత్ పరిపాలనా యంత్రాంగమంతా జవాబుదారీ ఉండేలా మీరు బాగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మంత్రులుగా చాలా మంది పని చేశారు, నేను కూడా మంత్రిగా పని చేశాను. ఏదైనా సమాచారం కోసం అధికారుల మీద ఆధారపడడం మంత్రులకు సహజమే. అయితే కొంతమంది అధికారులు వాస్తవ సమాచారాన్ని ఇవ్వడం లేదు. మరి కొంతమంది అధికారులైతే అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి కూడా సమయాన్ని కేటాయించరు. కాబట్టి యంత్రాంగంచే పని చేయించడానికి ఈ శాసనసభలో డిబేట్స్ లోతుగా, హుందాగా జరిగేలా చూడాలి. అప్పుడే అధికార యంత్రాంగం మీద బాధ్యత పెరిగి వారు కాస్త జాగ్రత్తగా పని చేస్తారని నా ఉద్దేశ్యం . ప్రతిపక్ష పార్టీగా మేము మీకు అన్ని విధాలుగా సభలో సహకరిస్తాం . ఈరోజు కొన్ని పరిస్థితుల్లో సంఖ్యాపరంగా మేము 47 మంది సభ్యులం మాత్రమే ఉండవచ్చు. అయినప్పటికీ ఈరోజు గురుతరమైన బాధ్యత మామీద వుంది, ఆ బాధ్యతను మేము తప్పకుండా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను. లోపభూయిష్టమైన ఎన్నికల విధానంతో, సిస్టంతో ఆ కొద్ది పర్సేంటేజ్ ఓట్లు అటూ ఇటూ మారిపోయాయి. ఆనాడు మీ విషయంలోనైనా, , ఈ రోజు మావిషయంలోనైనా కేవలం సంఖ్యలు మారిపోయాయి తప్ప మరొకటి కాదు. మొన్న జరిగిన ఎన్నికల సరళిని మనం ఒకసారి పరిశీలిస్తే, 37శాతం ఓట్లు మాకొచ్చాయి, 38 శాతం అవతలి వాళ్లకొచ్చాయి. మిత్ర పక్షాలను పక్కనబెడితే, narrow per centage తో ఎన్నికలలో మార్పులు చేర్పులు కనబడుతున్నాయి. పెద్దలు ఎంచుకున్న ఈ డెమోక్రటిక్ సిస్టంలో సంఖ్యలో ఉన్న వ్యత్యాసం ఈమేరకు కనబడుతోంది. అత్యధిక ప్రజానీకం ఈ రోజు శాసనసభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్ పై దృష్టి పెడతారు కాబట్టి వారి సమస్యలను ప్రతిబింబించే విధంగా చర్చలు జరగాలన్నది నా ఉద్దేశ్యం . ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలకు మేము అన్ని విధాల సహకరిస్తాం, తగిన విధంగా సూచనలు ఇస్తాం. అదే విధంగా పొరపాట్లుంటే వాటిని ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాం . ఆ సందర్భంలో మీరు మమ్ములను ఒక దృష్టిలో చూడాలని కోరుతున్నాను. You have to look towards left not right అని తెలియజేస్తూ, హుందాతనంతో ఒక మంచి స్పీకర్‌గా , భవిష్యత్తులో ఆదర్శప్రాయమైన వ్యక్తిగా ఆ స్పీకర్ పదవిలో మీరు రాణిస్తారని, రాణించాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధ న్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.20

శ్రీ ఎమ్.శశిధర్ రెడ్డి (సనత్‌నగర్)ః అధ్యక్షా, I would like to compliment you on your election as the Speaker of the 12th Legislative Assembly. I would like to associate myself with the sentiments expressed by all these speakers from both sides of the House. What prompted me to speak today was a remark made by a Journalist yesterday - a T.V. Journalist who said that with Sri Suresh Reddy becoming the Speaker, we will miss all his good speeches. To address you as 'Speaker Sir' - younger to me in age - I feel proud because you have proved yourself to be a good legislator. అయితే, నిన్న టి.వి.జర్నలిస్టులు చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. అదేమిటంటే తమరు సభ్యునిగా ఉన్నప్పుడు మాట్లాడిన విషయాలు

అనేకమైన విషయాల గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు, మిగతా సభ్యులు చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి, గోదావరి జలాల వినియోగం విషయంలో కాని గతంలో సభలో కాని బయట కాని మీరు చెప్పిన విషయాలు , ఈ రోజు స్పీకర్ హోదాలో ఇకముందు ఆ విధంగా చెప్పలేకపోయినా మనకు ఉండే ప్రధాన సమస్యలకు పరిష్కారం వచ్చే విధంగా సభలో జరిగే చర్చలన్నింటికి పరిష్కారం వచ్చే విధంగా సభ నడపడానికి చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నానని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఒకసారి మనం గతంలో ఈ సభ ఏ విధంగా జరుగుతూ వచ్చిందనే విషయాన్ని ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. We are now entering into new millennium. You are a young man. The whole House supported you irrespective of the party affiliations.

మీకు మంచి ఆపర్చ్యునిటీ ఉంటుంది. గతంలో జరిగిన దానిని ఏ విధంగా సరిదిద్దాలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రధానమైన సమస్యల గురించి కాకుండా సభా సమయం ఏ విధంగా జరుగుతుందో దేశంలోనే కాక అన్ని రాష్ట్రాలలో చూస్తున్నాము. ప్రధానమైన సమస్యలు కాకుండా సభ తప్పుదోవలో పోయిన అనేక సందర్భాలు, ఎంత కాలయాపన జరిగిందో పరిశీలించి , దాని గురించి వచ్చిన విమర్శలను గమనించవలసిన అవసరం ఉంది. ఇరవై ఒకటవ శతాబ్దంలో ఎలక్ట్రానిక్ యుగంలోకి వచ్చినప్పుడు మనం చెప్పే ప్రతి మాట ప్రజల దృష్టికి వెళుతుందనే విషయం సభ్యులందరు గమనించి వ్యవహారం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రధానంగా ఉండే సమస్యల పట్ల, నదీ జలాల వినియోగం, మనకు ఉండే నక్సలైట్ సమస్యల గురించి మీకు తెలుసు. వ్యక్తిగతంగా మీరు నష్టపోయిన విషయం మాకు తెలుసు. గౌరవ చంద్రబాబు నాయుడుగారిపై జరిగిన యత్నం మనకు తెలుసు. దీనిని ఏ విధంగా చేయాలనే దాని మీద శ్రద్ధ వహించాలి. ఇది ఒక లా అండ్ ఆర్డర్ విషయంగానే కాకుండా ఆర్థిక సామాజిక సమస్యగా నిజమైన పరిష్కారం వస్తుందనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందనే ఉద్దేశ్యం నాకు ఉంది. ఆ నమ్మకం నాకుంది. ఆ విధంగా దోహదపడడానికి మీరు చేయూతనివ్వాలి. అంతేకాకుండా చివరికి చట్ట సభలలో ఎన్నో ప్రధానమైన బిల్స్ ప్రవేశపెట్టబడి నిమిషాలలో వాటిని పాస్ చేస్తూ వచ్చాము. ఇది సరైన సంప్రదాయం కాదు. అన్ని విషయాలు చర్చించవలసిన అవసరం ఉంటుంది. ప్రజలకు అన్ని విషయాలు చెప్పవలసిన అవసరం ఉంటుంది. చట్టాలు సభ ఆమోదం చేసేటప్పుడు తగిన విధంగాచర్చించి వాటిని ఆమోదించే విధంగా చర్య తీసుకోవాలని ప్రత్యేకంగా కోరుతూ, మరొక్కసారి హృదయపూర్వకంగా అభినందిస్తూ ఒక కొత్త పద్ధతిలో సభను నడిపిస్తారని ఆశిస్తూ , ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

గౌరవ సభాపతిః ఇంకా చాలా మంది సభ్యులు వారి వారి రిక్వెస్ట్ పంపించారు. కాని సమయమేమో We are reaching almost 01.30 PM. In the coming days definitely opportunity would be given to all the Members. So kindly bear with me. మొదటి సారి నా ధన్యవాదాల రిప్లై ఉంటుంది. అది ఇంగ్లీషులో ఉంటుందని గౌరవ సభ్యులందరికి తెలుపుతున్నాను. రాబోయే దినాలలో నేను ప్రత్యేకంగా తెలుగులో సభను జరిపించే కార్యక్రమంలో ముందు ఉంటానని మనవి చేస్తూ:

Respected Chief Minister and Leader of the House Dr. Y.S.Rajasekhara Reddy garu, distinguished Opposition Leader Sri Nara Chandrababu Naidu garu, leader of TRS Dr. G. Vijayarama Rao garu, leader of CPM Sri Nomula Narasimhaiah garu, leader of CPI Sri Venkata Reddy garu, leader of MIM Sri Akbaruddin Owaisi garu, BJP Leader Sri G.Kishan Reddy garu, CPI ML Member Sri Gummadi Narasaiah garu, BSP Leader Sri N. Raja Rao garu, SP Member Smt. D. Aruna, Janata Member Sri K.Ramulu garu and Hon'ble Members, let me first place on record my deep sense of gratitude to all of you for electing me unanimously to the highest office of the Speaker. I am very much grateful to each and every Member of this august House for entrusting me the honour of responsibility of Speaker-ship with great trust and tremendous confidence on me. I am really overwhelmed with joy for the love and affection bestowed upon me by every section of the House. I swear to keep up the trust and confidence shown on me by the entire House both by word and the spirit. I strongly feel that electing a Member as Speaker is the highest honour that a House can confer on any Member. I am

delighted to have been selected for this honour by all of you unitedly. Till a few minutes back, I belonged to a particular political pary. But now I belong to the entire House.

మ.1.30

Irrespective of political affiliations each and every Member of the House is very dear and near to me. Rules and conventions will be followed judiciously in a non-partisan manner. Manners of decorum and decency shall be our priority. I will endeavour to render justice to all the Members with equal treatment and balance on merits.

Prior to me this House was presided over by men of wisdom, character and dynamism like Sri Ayyadevara Kaleshwara Rao garu and Sri B.V.Subba Reddy garu and so on. I will uphold all the healthy democratic traditions and the conventions established by my predecessors for which I need your fullest co-operation and good-will at every moment for successful conduct of the business in an orderly disciplined manner.

We all must remember that we have been elected to this august House at a crucial moment in the history of our State. Thousands of small and marginal farmers and millions of common-men are looking at us with tears in their eyes and lot of hopes in their hearts. We all must keep in our mind that it is our fundamental responsibility to strive to wipe out those tears by all possible means. Whatever be the political affiliations and ideological commitments, we all must strive together to echo their problems with meaningful dialogue followed by reasonable solutions. Otherwise, history will never forgive us. Whether we are in Opposition or in Treasury Benches we should stand united for any genuine public cause and reflect the aspirations of common people in a decent and desired manner.

I expect that this House will witness some historical and eventful discussions as we are having a large number of well experienced members and verteran legislators with us. Fortunately our present Leader of the House Dr. Y.S.Rajasekhara Reddy garu was the Leader of Opposition in the previous House. He can understand better the demands of Opposition and the pulse of the public and anyone-else can respond with right perspective. Similarly, the present Opposition Leader Sri N. Chandrababu Naidu garu was having the longest serving record as Chief Minister. He knows his limitations of the Government and the Treasury Benches. I hope this combination will serve the State better and enhance the decorum of the House, a meaningul discussion and purposeful debate. The present composition of the House is also evenly balanced with more than half of the legislators being experienced and 138 members new to the Legislative Body. The blood of old and new will definitely make the proceedings of the House most pleasant and lively.

We must not debate just for the cause of a debate. It must be fruitful for the public cause. I am confident that every Member of the House will make the fullest efforts to enrich prestige of the House by debating and discussing the public issues in an orderly manner like the true disciplined solidiers of democracy. I promise that as stated by Ananthasayanam Ayyangar, one of the greatest figures of the Lok Sabha, I will not let down the prestige of this House or that of any Member. I will stand by all the privileges that are legitmately due to the Members. I will try to maintain the decorum of the House and I hope that I will be able to do so with your co-operation. But to err is human. If I commit any mistake in conducting the House, I kindly request you to take it in a broader way and bring it to my notice so that I could correct myself. I never agitate to approach the seniors for conducting House with decency and decorum and to enhance the prestige of the House. I am really fortunate to have the senior-most Members like Sri P. Shambasiva Raju garu, Sri Gade Venkata Reddy garu and Sri Ch. Rajeshwara Rao garu. The men of enviable knowledge of Parliamentary Procedures and Practices and uprightness are available to me for guidance and consultation.

During the course of felicitation, the Hon'ble Chief Minister observed that I am a very young Speaker. I can only say that I may look young, but I am not really young as I am in mid-forties. Probably it is my mother who gave birth to such a wonderful child. Regarding the Umpire, he has also mentioned that I am a very good Umpire. I assure the House that definitely there would not be any need for the third Umpire. The House will definitely run in the way it should run. The Opposition Leader Sri Nara Chandrababu Naidu garu మాట్లాడుతూ మీరు మావైపు కూడా చూడాలని అన్నారు. Definitely I will look towards you. My profile when I look towards the left will be better. Sri Vijayarama Rao garu మాట్లాడుతూ వెనుక బెంచీలలో కూర్చున్నటువంటి సభ్యులకు, కొత్తగా వచ్చినటువంటి సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు.

Back Benches کے بارے میں اویسی صاحب بات کئے ہیں۔ آپکو asuranace دے رہا ہوں کہ Back Benches members جتنے بھی ہیں

Definitely they will get opportunity as and when need comes. శ్రీ నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ కొత్త ప్రొవిజన్స్ అవసరాన్ని గురించిన విషయం చెప్పారు. అలాగే చాలా మంది పెద్దలు మాట్లాడుతూ చాలా సలహాలు ఇచ్చారు. రాబోయే రోజులలో వారందరి సహకారంతో let us incorporate what is needed to make this Legislature more effective to meet the needs of the people. చాలా మంది క్రొత్త సభ్యులు వచ్చారు. అటెండెన్స్ ఎక్కువగా వుండాలి. I would like to see more walk-ins than more walk-outs. I expect good attendance also from all the Members and finally I trust and hope that all the Hon'ble Members will extend their fullest co-operation in true spirit of democracy for effective functioning of the House.

I once again express my sincere thanks for all the Hon'ble Members of this august House for electing me as Speaker unanimously.

Thank you all.

## ప్రకటన

## సభా వ్యవహారముల సలహా కమిటి నియామకం గురించి

Under Rule 209 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I nominate the following Members to be on Business Advisory Committee:

| | | |
|---|---|---|
| Dr. Y.S. Rajasekhara Reddy, Hon'ble Chief Minister | -- | Chairman |
| Sri K. Roshaiah, Minister for Finance & Leg. Affairs | -- | Member |
| Sri N. Raghuveera Reddy, Minister for Agriculture | -- | Member |
| Sri Mohd. Ali Shabeer, Minister for Minority Welfare | -- | Member |
| Government Chief Whip | -- | Member |
| Sri N. Chandrababu Naidu, Leader of TDP | -- | Member |
| Sri T. Devender Goud from TDP | -- | Member |
| Dr. G. Vijayarama Rao, TRS Leader | -- | Member |
| Sri Nomula Narasimhaiah, CPM Leader | -- | Member |
| Sri Ch. Venkata Reddy, CPI Leader | -- | Member |
| Sri Akbaruddin Owaisi | -- | Special Invitee |
| Sri G. Kishan Reddy | -- | Special Invitee |
| Sri K. Ramuluj | -- | Special Invitee |

The B.A.C. will meet in my Chambers immediately after the Governor's Address today.

The House is adjourned to meet again at 04.00 PM today.

(The House then adjourned at 01.38 PM to meet again at 04.00 PM on Tuesday, the 1st June, 2004)

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**TUESDAY, THE 01ST JUNE, 2004**

**THE HOUSE REAASEMBLED AT 4.00 p.m.**
**ADDRESS BY**
**SHRI SURJIT SINGH BARNALA**
**GOVERNOR OF ANDHRA PRADESH**

On arrival at the main entrance of the Assembly Hall, the Governor was received by the Hon'ble Speaker and the Secretary to the State Legislature.

A procession was then formed in the main verandah of the Assembly Hall and the Governor was led into the Main Hall by the Aide-de-Camp to the Governor in front and by the Hon'ble Speaker followed by the Secretary to the Governor and the Secretary to the Legislature.

As the process entered the Main Hall, the Governor's arrival was announced by the Officer on Special Duty to the Legislature and all the Hon'ble Members rose in their seats.

On the dais, the Speaker was seated to the left of the Governor. The Governor then began his address at 4.00 P.M.

After completion of address by the Governor, the procession was reformed in the same order and proceeded to the Main Entrance of the Assembly Hall.  As the Governor was leaving the Hall, all the Members rose in their seats and then dispersed.

(The House then adjourned at 4.45 PM to meet again tomorow 8.30 AM on Wednesday, the 2nd June, 2004)